VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A, New Zealand)
QUALITY SERVICE SINCE 1997
EDUCATION IN AUSTRALIA AAERI MEMBER
QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
: 91(40) 27628184, 27674037
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 358, పేజీలు - 08

గురువారం, మే 22, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


NEWS
- Host On Your Domain
- Hosting / Admin Panel
- Page Builder / Social Links
- Responsive Design
- Advertisement Spaces
- Search Engine Optimization
- XML Sitemap
- Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

## కేసీఆర్ బండారం
# బయటపెడతా

- కాళేశ్వరం విచారణ నోటీసులపై మాజీ మంత్రి ఈటల ఘాటు వ్యాఖ్యలు
- నోటీసులకు భయపడే ప్రసక్తే లేదన్న ఈటల రాజేందర్
- కేసీఆర్ హయాంలో ఏం జరిగిందో వివరిస్తానని ప్రకటన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై ఏర్పాటైన జస్టిస్ పీసీ ఘోష్ విచారణ కమిషన్ నుంచి తనకు అందబోతున్న నోటీసుల అంశంపై బీజేపీ ఎంపీ, మాజీ మంత్రి ఈటల రాజేందర్ తీవ్రంగా స్పందించారు. తాను నోటీసులకు భయపడబోనని, కేసీఆర్ హయాంలో జరిగిన విషయాలను అవసరమైతే వెల్లడిస్తానని ఆయన హెచ్చరిక ధోరణిలో వ్యాఖ్యానించారు. మీడియాతో మాట్లాడుతూ ఈటల పలు కీలక అంశాలను ప్రస్తావించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో తనతో పాటు మంత్రులుగా పనిచేసిన తుమ్మల

2లో..



# వర్షాలపై రేవంత్ సమీక్ష

### - అధికారులకు కీలక సూచనలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఇక వాతావరణ శాఖ తెలంగాణలో భారీ వర్షాలు పడతాయని హెచ్చరికలు జారీ చేస్తుంది. ఈ క్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన చర్యలు, తీసుకుంటున్న జాగ్రత్తలు తదితర విషయాల పైన వారితో మాట్లాడారు.

### అధికారులు అప్రమత్తంగా ఉండాలన్న సీఎం

భారీ వర్షాల నేపథ్యంలో సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఇప్పటికే వర్షాలు పడుతున్న కారణంగా అలర్ట్ అయిన తెలంగాణ ప్రభుత్వం, ఎక్కడా జనజీవనానికి ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని భావిస్తోంది. ఈ క్రమంలోనే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

### రైతులు వర్షాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి

హైదరాబాద్లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన వర్షాలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరో మూడు రోజులపాటు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ముఖ్యంగా రైతాంగం వర్షాల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.

### ధాన్యం తడవకుండా చర్యలు చేపట్టండి

ధాన్యం కొనుగోలు కేంద్రాలు మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని వెంటనే ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని రేవంత్ రెడ్డి సూచించారు.
లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇక చినుకు పడితేనే చిత్తడిగా మారే హైదరాబాద్లో వర్షం కారణంగా రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని పేర్కొన్నారు.

2లో..

# వక్ఫ్ ఇస్లాంలో భాగం కాదు

- వక్ఫ్ చట్టానికి సవరణలు చేసిన కేంద్ర ప్రభుత్వం
- సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన పలువురు
- ప్రజల ఆస్తులకు ప్రభుత్వమే రక్షకుడన్న లాయర్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వివాదాస్పద వక్ఫ్ చట్టంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం తరపున వాదనలు విన్పించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కీలక వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు ఛీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ ధర్మానం ఈ విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తన వాదన విన్పించింది. వక్ఫ్ అనేది ఇస్లాంలో ముఖ్యమైన భాగం కాదని, కేవలం దాతృత్వమని కేంద్ర ప్రభుత్వ స్పష్టం చేసింది. దానధర్మాలనేవి ప్రతి మతంలో భాగమని, హిందూవులకు, సిక్కులకు ప్రత్యేక వ్యవస్థ ఉందని తెలిపింది. ప్రభుత్వ భూమిపై ఎవరికీ హక్కు లేదని ప్రభుత్వ ఆస్తిని వక్ఫ్ గా ప్రకటిస్తే ప్రభుత్వం ఆ ఆస్తిని తిరిగి

2లో..

## కుంకీ ఏనుగులను నేనే జాగ్రత్తగా చూసుకుంటా

- కర్ణాటక విధానసౌధలో ఏనుగులను స్వీకరించిన పవన్ కల్యాణ్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్లో పంట పొలాలు, జనావాసాలపై ఏనుగులు చేస్తున్న దాడులతో జరుగుతున్న ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా, కర్ణాటక ప్రభుత్వం అందించిన ఐదు కుంకీ ఏనుగులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా స్వీకరించారు. ఈ ఏనుగుల

2లో..

# దిక్కుతోచకే కేసీఆర్‌కు నోటీసులు

### - నోటీసులపై కేటీఆర్ స్పందన

- కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారంలో కేసీఆర్ కు నోటీసులు
- ప్రజా సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకే నోటీసులని కేటీఆర్ విమర్శ
- కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై నాటకాలాడుతున్నాయని ధ్వజం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. తాజాగా కాళేశ్వరం కమిషన్ మాజీ సీఎం కేసీఆర్ తో పాటుగా ఈటల రాజేందర్, హరీష్ కు నోటీసులు జారీ చేసింది. కమిషన్ కాల పరిమితి పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్న వెంటనే ఈ నోటీసులు జారీ అయ్యాయి. ఈ వ్యవహారం పైన పార్టీ ముఖ్య నేత లతో కేసీఆర్ కీలక మంత్రాంగం నిర్వహించారు. నోటీసులకు అనుగుణంగా కేసీఆర్ విచారణకు వస్తారా లేదా అనేది సస్పెన్స్ గా మారింది. ఇదే సమయంలో ఇదే వ్యవహారం పైన మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేసారు. తమకు చట్టాలు న్యాయ వ్యవస్థ



పైన నమ్మకం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చప్పుకొచ్చారు.

2లో..

# పసుపు దండు ప్రక్షాళన.?

### - రెడీ అవుతున్న నారా లోకేశ్ టీం
### - ఇక వారికి స్థానం లేదట

**అమరావతి (ప్రశ్న న్యూస్)** తెలుగుదేశం పార్టీలో భారీగా ప్రక్షాళన మొదల కానుంది. మహానాడు సందర్భంగా నారా లోకేశ్ కు కీలక పదవి ఇవ్వనున్న నేపథ్యంలో పార్టీ కార్యవర్గాన్ని సమూలంగా మార్చనున్నారు. గతంలో ఉన్న వారిని కొందరిని కొనసాగించడంతో పాటు కొత్త వారిని పార్టీ కార్యవర్గంలోకి తీసుకోనున్నట్లు సమాచారం. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేశ్ పదవీ బాధ్యతలను చేపట్టనున్న సమయంలో ఆయన అనుకూలమైన టీంను చంద్రబాబు సెట్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. తొలి నుంచి పార్టీలో ఉన్నవారితో పాటుగా సీనియర్ నేతలను కూడా పార్టీ బలోపేతానికి సలహాలు, సూచనలు ఇచ్చేందుకు మాత్రమే పరిమితం చేయనున్నారని తెలిసింది.

### పాదయాత్ర సందర్భంగా..

నారా లోకేశ్ 2024 కు ముందు రాష్ట్ర వ్యాప్తంగా యువగళం పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర సక్సెస్ కావడానికి యువనేతలే కీలకంగా అన్ని ఏర్పాట్లు చేశారు. జనసమీకరణ దగ్గర నుంచి పాదయాత్ర తమ నియోజకవర్గంలోకి వచ్చినప్పుడు సభలు, సమావేశాలు, రోడ్ షోలకు సంబంధించిన ఏర్పాట్లను కూడా కొందరు యువనేతలు మాత్రమే పర్యవేక్షించారు. లోకేశ్ టీంతో టచ్ లో ఉండి తమ నియోజకవర్గంలో పాదయాత్రతో పాటు సభలు, సమావేశాలు, వివిధ వర్గాలతో చర్చలు వంటివి సక్సెస్ చేయడంలో యువ నేతలే కీలక భూమిక పోషించారు. లోకేశ్ తన పాదయాత్ర డెయిరీలో వారి పేర్లను కూడా నియోజకవర్గాల వారీగా నమోదు

2లో..

## ప్రపంచానికి భారత్ అందిస్తున్న
# గొప్ప వరం యోగా

- జూన్ 21న వరల్డ్ యోగా డే
- విశాఖ ఆర్కే బీచ్ లో 5 లక్షల మందితో కార్యక్రమం
- హాజరవుతున్న ప్రధాని మోదీ
- యోగాంధ్ర వెబ్ సైట్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ప్రపంచానికి భారతదేశం అందిస్తున్న గొప్ప వరం యోగా అని, యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఘనత ప్రధాని నరేంద్రమోదీకే దక్కుతుందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 21న విశాఖలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరవుతారని చెప్పారు. నేటి



నుంచి నెలరోజుల పాటు యోగాంధ్ర-2025 నిర్వహిస్తామన్నారు.

2లో..

## దేశానికి ఎంతో వన్నె తెచ్చిన
# నాయకుడు రాజీవ్ గాంధీ

- పాకిస్థాన్ కు బుద్ధి చెప్పడంలో కేంద్రం విఫలమయిందన్న రేవంత్
- అమెరికా ఒత్తిడికి మోదీ ప్రభుత్వం తలొగ్గిందని విమర్శ
- ఒక గొప్ప అవకాశాన్ని భారత్ కోల్పోయిందని వ్యాఖ్య



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దాయాది దేశం పాకిస్థాన్‌కు తగిన రీతిలో గుణపాఠం చెప్పడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. అమెరికా వంటి దేశాల ఒత్తిళ్లకు తలొగ్గి, పాకిస్థాన్ విషయంలో కీలక అవకాశాలను కేంద్రం చేజార్చుకుందని ఆయన ఆరోపించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సచివాలయ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

2లో..

# టీ కాంగ్రెస్‌లో కీలక పరిణామం

### - రాష్ట్ర మహిళా అధ్యక్షురాలికి షోకాజ్ నోటీసు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత వ్యవహారాలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావుకు పార్టీ అధిష్ఠానం షోకాజ్ నోటీసులు జారీ చేయడం కలకలం రేపుతోంది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌పై ఆమె చేసిన వ్యాఖ్యలు, గాంధీ భవన్‌లో చేపట్టిన నిరసన కార్యక్రమాలపై కాంగ్రెస్ హైకమాండ్ తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. క్రమశిక్షణ నియమావళిని ఉల్లంఘించిన కారణంగా సునీతా రావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఈ నోటీసులు పంపినట్లు సమాచారం. పార్టీలో ఏవైనా సమస్యలుంటే అంతర్గత



వేదికలపై చర్చించాలని, బహిరంగంగా ఆరోపణలు చేయడం, నిరసనలకు దిగడం సరికాదని అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నోటీసులో, సునీతా రావు తన వైఖరిపై ఏడు రోజుల్లోగా

2లో..

# 2030 నాటికి 46 కోట్ల మంది యువతకు ఊబకాయం

### - లాన్సెట్ నివేదిక

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రపంచవ్యాప్తంగా యువత ఆరోగ్యం ప్రమాదకరమైన స్థితికి చేరుకుంటోందని ప్రఖ్యాత వైద్య పత్రిక లాన్సెట్ కమిషన్ తన తాజా విశ్లేషణలో

2లో..



# మావోయిస్టులకు మరో దెబ్బ

### - ఛత్తీస్‌గఢ్‌లో 28 మంది ఎన్‌కౌంటర్



2లో..

# మోదీకి మోకరిల్లారు

- వైఎస్ షర్మిల దీక్ష భగ్నం, అరెస్ట్
- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకించిన వైఎస్ షర్మిల
- కేంద్రం కుట్రపూరితంగా ప్లాంట్‌ను నష్టాల్లోకి నెడుతోందని ఆరోపణ
- రూ.11 వేల కోట్ల సాయం పేరుతో మోసం జరిగిందని విమర్శ
- రాష్ట్ర ప్రభుత్వం, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తీరుపై తీవ్ర అసంతృప్తి
- అదానీ కోసమే స్టీల్ ప్లాంట్‌ను నిర్వీర్యం చేస్తున్నారని ధ్వజం

**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** రాష్ట్రానికే తలమానికంలా ఉంటూ వస్తోన్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యవహారం మలుపులు తిరుగుతోంది. ఈ మధ్యే ఉద్యోగుల స్వచ్ఛంద పదవీ విరమణ సైతం అమలులోకి వచ్చింది. తొలి దశలో 1,140 మంది ఉద్యోగులకు వీఆర్ఎస్ అనుమతి లభించింది.

2లో..



# కేసీఆర్ బండారం బయటపెడతా

నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, కడియం శ్రీహరి వంటి నేతలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని, వారికి అప్పటి పరిస్థితులు తెలియవా అని ఈటల ప్రశ్నించారు. తాను ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో ఆ శాఖ కార్యదర్శిగా పనిచేసిన రామకృష్ణారావే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కేసీఆర్‌తో విభేదించడానికి అందరూ జంకుతున్న రోజుల్లోనే తాను ఆరు నెలల పాటు ఎలా పోరాటం చేశానో తెలంగాణ సమాజం మొత్తం చూసిందని, కాబట్టి ఇలాంటి నోటీసులకు తాను భయపడే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు. తనకు ఇంకా కమిషన్ నుంచి అధికారికంగా ఎలాంటి నోటీసులు అందలేదని, ఒకవేళ వస్తే పార్టీ అనుమతి తీసుకుని తప్పకుండా స్పందిస్తానని ఈటల తెలిపారు. కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు, వాటి పర్యవసానాల గురించి బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసి ప్రస్తుతం కాంగ్రెస్‌లో చేరినవారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించి ఉండాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన ఒక మంత్రివర్గ ఉపసంఘంలో తాను, తుమ్మల నాగేశ్వరరావు, కడియం శ్రీహరి, హరీశ్‌రావు, ఇంద్రకరణ్‌రెడ్డి సభ్యులుగా ఉన్నామని, ఆ కమిటీ కొనసాగుతుండగానే తెరవెనుక ఏం జరిగిందో త్వరలోనే మీడియాకు వెల్లడిస్తానని అన్నారు.
సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఇంజినీర్లే, ముఖ్యమంత్రి చెప్పినట్లుగానే ప్రాజెక్టు నిర్మాణాలు చేపట్టామని చెబుతున్నప్పుడు, ఇక మంత్రుల నిర్ణయాలపై ఏం విచారణ చేస్తారని ఈటల నిలదీశారు. తనకు నోటీసులు ఇవ్వడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభాసుపాలవుతారని ఆయన వ్యాఖ్యానించారు. విచారణ కమిషన్ గడువును పదేపదే ఎందుకు పొడిగిస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కమిషన్‌ను నిజంగా ప్రజల ప్రయోజనాల కోసం ఏర్పాటు చేశారా, లేక రాజకీయ బ్లాక్‌మెయిల్ కోసం వాడుకుంటున్నారా అని ఆయన ప్రశ్నించారు.

# వర్షాలపై రేవంత్ సమీక్ష

## హైదరాబాద్ లోనూ అధికారులకు కీలక ఆదేశాలు

ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ లకు కీలక ఆదేశాలు ఇచ్చారు. జిహెచ్ఎంసి పరిధిలో విద్యుత్, పోలీస్, హైడ్రా, జిహెచ్ఎంసి విభాగాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు.

# వక్ఫ్ ఇస్లాంలో భాగం కాదు

కాపాడుకోగలదని సుప్రీంకోర్టు చెబుతోందని తుషార్ మెహతా ఉదహరించారు. ముందుగా నిర్ణయించినట్టు మూడు అంశాలకే విచారణ పరిమితం చేయాలని తుషార్ మెహతా న్యాయస్థానాన్ని కోరారు. బ్రిటీషు, ఇప్పటి వరకు ఉన్న కేంద్ర ప్రభుత్వాలు పరిష్కించలేని సమస్యను తాజా వక్ఫ్ చట్టం పరిష్కరించిందన్నారు. చట్టాన్ని సవాలు చేసిన పిటీషనర్లు కూడా తాము మొత్తం ముస్లిం సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు చెప్పుకోలేదన్నారు. ఈ చట్టానికి ముందు జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏకంగా 36 సమావేశాలు నిర్వహించినట్టు సుప్రీంకోర్టుకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం 2025పై మధ్యంతర ఉపశమన ఉత్తర్వులు జారీ చేయాలంటే అందుకు బలమైన కారణాలు చూపించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేయడంతో కేంద్ర ప్రభుత్వం ఈ వాదన ఉంచింది. అయితే వక్ఫ్ ఆస్తుల్ని స్వాధీనం చేసుకునే ఆలోచనతోనే సవరణ చట్టంలో పలు నిబంధనలు రూపొందించారని కపిల్ సిబల్ వాదించారు. చట్టంలోని వివిధ సెక్షన్లపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ మరో న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి కూడా వాదించారు. పార్లమెంట్ చట్టాలపై స్టే ఇవ్వకూడదనే కేంద్ర వాదనపై ఆయన అభ్యంతరం తెలిపారు. గతంలో వ్యవసాయ చట్టాలపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు.

# కుంకీ ఏనుగులను నేనే జాగ్రత్తగా చూసుకుంటా

సంరక్షణ బాధ్యతను తానే చూసుకుంటానని ఆయన స్పష్టం చేశారు. కర్ణాటక విధానసౌధలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖాండ్రే సమక్షంలో ఈ ఐదు కుంకీ ఏనుగులను ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "కుంకీ ఏనుగులను అత్యంత జాగ్రత్తగా చూసుకుంటామని కర్ణాటక ముఖ్యమంత్రి గారికి, అటవీ శాఖ మంత్రి గారికి మాట ఇస్తున్నాను. వాటి సంరక్షణను నేనే స్వయంగా పర్యవేక్షిస్తాను" అని హామీ ఇచ్చారు. గత రెండు దశాబ్దాలుగా జనావాసాల్లోకి అడవి ఏనుగులు చొరబడటం వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని, ఆస్తులు ధ్వంసమయ్యాయని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఈ రోజు మనకు అందిన ఈ కుంకీ ఏనుగుల వల్ల భవిష్యత్తులో ఎంతో మంది ప్రాణాలను కాపాడగలుగుతాం, ఆస్తి నష్టాన్ని కూడా నివారించగలుగుతాం" అని ఆయన తెలిపారు. అంతేకాకుండా, ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టడం, అటవీ సంపద పరిరక్షణ వంటి పలు కీలక అంశాల్లో ఇరు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకోవడానికి సిద్ధంగా ఉన్నాయని పవన్ వెల్లడించారు. "రెండు రాష్ట్రాల్లో వేర్వేరు రాజకీయ కూటములకు చెందిన ప్రభుత్వాలు ఉన్నప్పటికీ, పర్యావరణ పరిరక్షణ అనే ముఖ్యమైన అంశంలో సహకరించేందుకు కర్ణాటక ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయం. వారు కేవలం ఏనుగులనే కాదు, ఆంధ్ర ప్రజల కోసం వారి హృదయాన్నే తెరిచారు" అంటూ కర్ణాటక ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా, కుంకీ ఏనుగులకు సంబంధించిన ధృవపత్రాలను, సంరక్షణ వివరాల డాక్యుమెంట్లను కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఉప ముఖ్యమంత్రి పవన్ కు అందజేశారు. ఈ కుంకీల రాకతో రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలు, అటవీ సరిహద్దు గ్రామాల ప్రజలకు కొంత ఊరట లభించనుంది.

# దిక్కుతోచకే కేసీఆర్‌కు నోటీసులు

ఎన్ని నోటీసులు ఇచ్చినా ధైర్యం ఎదుర్కొంటామని స్పష్టం చేసారు. కాంగ్రెస్, బీజేపీ ఉమ్మడి నాటకంలో భాగంగానే నోటీసులు ప్రజా సమస్యలను గాలికొదిలి నోటీసులు ఇస్తున్నారు. దిక్కుతోచని పరిస్థితుల్లోనే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజా పాలన కాదు కమీషన్ల పాలన అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. గత 17 నెలలుగా పాలన చేతకాక, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే నాటకాలు ఆడుతోంది అని ధ్వజమెత్తారు. కమీషన్‌లు తప్ప ప్రభుత్వానికి మరో దారి కనిపించట్లేదని విమర్శించారు. డైరెక్ట్‌గా కాంట్రాక్టర్లు సచివాలయంలో ధర్నా చేయడం వాస్తవ పరిస్థితిని స్పష్టం చేస్తోందన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే కమీషన్‌లు లేనిదే పనులు జరుగడంలేదు అని స్వయంగా చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ కూలి 8 మంది ప్రాణాలు కోల్పోతే అక్కడ సహాయక చర్యలు చేపట్టలేదని కమీషన్ల ఆరాటంతో మృతదేహాలను వెలికితీయడానికి సైతం సాహసం చేయలేకపోయారని వ్యాఖ్యానించారు. అక్కడ ఏం జరిగిందో ఇప్పటికీ చెప్పలేని పరిస్థితుల్లో ఉన్నారని ధ్వజమెత్తారు. నల్గొండలో సుంకిశాల ప్రాజెక్ట్ కూలింది, ఇప్పటికీ ప్రభుత్వం స్పందించలేదు అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కాంగ్రెస్, బీజేపీ కలిసి నాటకాలు ఆడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిగొంటున్నారని మండిపడ్డారు.

# పసుపు దండు ప్రక్షాళన.?

చేసుకున్నట్లు సమాచారం.

**- వివిధ వర్గాల వారిని..**

ఇప్పటికే అందులో కొందరికి నామినేటెడ్ పోస్టులు దక్కగా, మరికొందరికి పార్టీలో కీలక పదవులు ఇవ్వాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న పార్టీ కార్యవర్గాన్ని సమూలంగా మార్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. యువతతో పాటు సామాజికవర్గాలు, ప్రాంతాల వారీగా కూడా ఎంపిక చేసిన నేతలకు పదవులు ఇచ్చి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. గత ఐదేళ్లు అధికారంలో లేనప్పుడు యాక్టివ్ గా ఉన్న వారికి సయితం ఈ సారి పార్టీలో కీలక పదవులు వరించనున్నాయని చెబుతున్నారు. లోకేశ్ టీం వచ్చే ఎన్నికలకు సిద్ధమయ్యేలా ఈ కూర్పును చేయాలని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలిసింది. పార్టీకి చెందిన అన్ని విభాగాలను కూడా ప్రక్షాళన చేయాలని నిర్ణయించారు.

**- అనుబంధ విభాగాలను..**

పార్టీ అనుబంధ విభాగాలైన విద్యార్థి, యువజన, మహిళ వంటి వాటికి కూడా కొత్త వారిని నియమించే అవకాశాలున్నట్లు తెలిసింది. ప్రస్తుతం నియమించే కార్యవర్గం ఎన్నికల వరకూ కొనసాగుతుందని, వారి నుంచి ఫీల్డ్ లెవెల్ ఫీడ్ బ్యాక్ తీసుకోవడం తో పాటు పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలను నారా లోకేశ్ చేపట్టనున్నారని అంటున్నారు. పార్టీ మొత్తాన్ని లోకేశ్ చేతుల్లో ఉంచి తాను పాలనపరమైన విషయాలను చూసుకోవాలని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకు అనుగుణంగా కసరత్తులు చేస్తున్నారని తెలిసింది. సీనియర్లను తొలగించడంతో పాటు కొత్తముఖాలకు చోటు కల్పించి పార్టీ పటిష్టతకు బాటలు వేయాలన్నది పార్టీ హైకమాండ్ ఆలోచనగా ఉంది.

# ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం యోగా

జూన్ 21న ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకూ 5 లక్షలమందితో కార్యక్రమం జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా యోగాంధ్ర వెబ్ సైట్ ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు.

**- యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఘనతే మోదీదే**

యోగా అనేది మన దేశానికి వారసత్వంగా వస్తోంది. భారతీయ జీవన విధానంలో ఒక భాగం. దీనికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చింది ప్రధాని మోదీయే. ఒకప్పుడు ప్రపంచంలో ఎక్కడెక్కడి నుంచో వచ్చి మన దేశంలో చదువుకునేవారు. రానురాను విదేశీ దాడులతో అంతా కనుమరుగైంది. మళ్లీ ఇప్పుడు యోగా విలువ ప్రపంచానికి తెలిసేలా ప్రధాని మోదీ చేశారు. 2014 డిసెంబర్ లో యునైటెడ్ నేషనన్ జనరల్ అసెంబ్లీ ఆమోదించి ప్రపంచమంతా యోగా దినోత్సవం జరపాలని నిర్ణయించింది. యోగా అనేది ఒక ప్రాంతానికో, ఒక మతానికో సంబంధించినది కాదు. మనిషి జీవితంలో మెరుగైన జీవన ప్రమాణాలకు నాంది యోగా. నేటి ఆధునిక యుగంలో అందరూ పరుగులు పెడుతున్నారు. టెక్నాలజీతో ఒత్తిడికి గురవుతున్నారు. ప్రతి దానికీ టెన్షన్ పడుతున్నారు. లైఫ్ మెకానికల్ గా మారుతోంది. వీటన్నంటిని నుంచి ఉపశమనం రావాలంటే యోగా ఒక్కటే మార్గం.

**- ఏపీ చరిత్రలో నూతన అధ్యయనం**

రికార్డు సృష్టించేలా నేటి నుంచి నెలరోజుల పాటు యోగాంధ్ర–2025 నిర్వహిస్తాం. ఫోటోల కోసమో, ఈవెంట్ల కోసమే చేసే కార్యక్రమం కాదు. నెల మొత్తం పలు కార్యక్రమాలు నిర్వహించి యోగాపై ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకురావాలని నిర్ణయించాం. విశాఖ ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు 5 లక్షల మందితో ఉదయం 7 నుంచి 8 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తాం. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్లమందికి తగ్గకుండా కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం. 10 లక్షలమందితో యోగా కోర్సులు చేయించి వారికి సర్టిఫికెట్లు కూడా అందజేయాలని నిర్ణయించాం. సముద్రం పక్కన ఇలాంటి యోగా నిర్వహించడం అరుదైన విషయం. సముద్ర తీరాన, ప్రకృతి ఒడిలో జరిగే ఈ కార్యక్రమం ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

**- యోగాపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తాం**

జూన్ 21న యోగా దినోత్సవానికి ప్రధాని మోదీ హాజరవుతున్నందున మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలోని మంత్రుల బృందం దిశానిర్దేశం చేస్తుంది. పలు యూనివర్సిటీలు, పబ్లిక్, ప్రైవేటు సంస్థల్లోని వాలంటీర్లు, మహిళలు, వృద్ధులు, పోలీసులు, ఉద్యోగులు యోగా దినోత్సవంలో భాగస్వాములు కావాలి. అలాంటివారికి ధ్రువపత్రాలు కూడా అందజేస్తాం. పట్టణాలు, నగరాల నుంచి గ్రామస్థాయి వరకూ యోగాభ్యాసన కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రధాని మోదీ ప్రపంచమంతా యోగాను ప్రమోట్ చేస్తున్నప్పుడు మనకూ బాధ్యత ఉంటుంది కదా. ఎలక్ట్రానిక్, ప్రింట్, సోషల్ మీడియా కూడా చొరవ తీసుకుని యోగాను ప్రమోట్ చేయాలి. మంచి కంటెంట్ తో ఆర్టికల్స్ రాయాలి. మంచి వీడియోస్ తయారుచేయాలి. మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగాతో అసోసియేట్ చేసుకుని 2 వేలమంది యోగా శిక్షకులను తయారుచేస్తాం. యోగా ప్రాముఖ్యత తెలిపేలా స్కూల్ సిలబస్ లో పెడతాం.

**- ఆరోగ్యమే మహాభాగ్యం**

అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషమే స్వర్ణాంధ్ర– 2047 లక్ష్యం. మన సమస్యలకు చక్కటి పరిష్కారం యోగా. అందరూ రోజూ ఒక గంట ప్రాణాయామం, ఆసనాలు, మెడిటేషన్ చేయాలి. వీటిని ప్రాక్టీస్ చేస్తే ఒత్తిడి మాయమై పనిని ఎంజాయ్ చేస్తారు. యోగా కోసం ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఈషా, పతంజలి, బ్రహ్మ కుమారీస్ ఇలాంటి అసోసియేషపోలు దేశవ్యాప్తంగా పనిచేస్తున్నాయి. వీరితో నేను ఎన్నో ఏళ్లుగా అసోసియేట్ అవుతున్నారు. అప్పట్లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్, ఈషా సద్గురు వాసుదేవ్ తో ఐఏఎస్ , ఐపీఎస్, మంత్రులకు నేను క్లాసులు పెట్టించాను. బ్రహ్మకుమారీస్ ప్రపంచమంతా యూనిట్లు పెట్టారు అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఈ మీడియా సమావేశంలో మంత్రి సత్యకుమార్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# దేశానికి ఎంతో వన్నె తెచ్చిన నాయకుడు రాజీవ్ గాంధీ

పాకిస్థాన్‌తో వ్యవహరించే తీరులో మోదీ ప్రభుత్వం అమెరికా ఒత్తిళ్లకు లొంగిపోయిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. గతంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పాకిస్థాన్‌తో యుద్ధ సమయంలో అమెరికాతో సహా పలు ప్రపంచ దేశాల నుంచి తీవ్ర ఒత్తిళ్లు ఎదురైనా, వాటిని ఏమాత్రం లెక్కచేయకుండా యుద్ధాన్ని కొనసాగించి విజయం సాధించారని ఆయన గుర్తు చేశారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వం విషయంలో తాము ఎలాంటి రాజకీయాలు చేయబోమని స్పష్టం చేశారు. ప్రధానిగా రాజీవ్ గాంధీ దేశానికి ఎంతో వన్నె తెచ్చారని, భారతదేశాన్ని ఒక ఆర్థిక శక్తిగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించారని రేవంత్ రెడ్డి కొనియాడారు. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో గట్టిగా వ్యవహరించేందుకు వచ్చిన సువర్ణావకాశాన్ని కేంద్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేకపోయిందని ఆయన మండిపడ్డారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం దేశంలో తొలిసారిగా తామే తిరంగా ర్యాలీ నిర్వహించామని సీఎం గుర్తుచేశారు.

ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో, ప్రధానమంత్రికి మద్దతుగా నిలవాల్సిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆనాడు దుప్పటి కప్పుకుని పడుకున్నారని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఆపరేషన్ సిందూర్ విషయంలో పార్టీల ప్రమేయం లేకుండా, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల తరఫున రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సంపూర్ణ మద్దతు ప్రకటించిందని ఆయన తెలిపారు. దేశ ప్రయోజనాల విషయంలో తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

# టీ కాంగ్రెస్‌లో కీలక పరిణామం

వివరణ ఇవ్వాలని స్పష్టం చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నిర్దేశిత గడువులోగా సమాధానం రాకపోతే, కాంగ్రెస్ పార్టీ నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించినట్లు సమాచారం. కొద్ది రోజుల క్రితం సునీతా రావు, గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఛాంబర్ ఎదుట కొందరు మహిళా నాయకులతో కలిసి ధర్నాకు దిగిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీలో మహిళా నేతలకు నామినేటెడ్ పదవుల కేటాయింపులో అన్యాయం జరుగుతోందని, వారికి సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రభుత్వం, కార్పొరేషన్ పదవుల్లోనూ మహిళలకు తగిన వాటా దక్కడం లేదని, పార్టీ నాయకత్వం ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.

ముఖ్యంగా, మహేష్ గౌడ్ తన బంధువులకే పదవులు కట్టబెడుతున్నారంటూ ఆమె చేసిన ఆరోపణలు పార్టీలో తీవ్ర దుమారం రేపాయి. అధికార పార్టీలో ఉంటూ, పార్టీ కార్యాలయంలోనే టీపీసీసీ అధ్యక్షుడిపై ఆరోపణలు చేస్తూ నిరసనకు దిగడాన్ని జాతీయ మహిళా కాంగ్రెస్ నాయకత్వం సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలోనే సునీతా రావుకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, వివరణ కోరినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# మావోయిస్టులకు మరో దెబ్బ

ఛత్తీస్‌గఢ్ (ప్రశ్న న్యూస్) ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో భద్రతా బలగాలు 28 మంది మావోయిస్టులను మట్టుబెట్టాయి. ఈ ఘటన అబుజ్‌మడ్ ప్రాంతంలోని మాఢ్ డివిజన్‌లో జరిగింది. నారాయణపూర్, దంతెవాడ, బీజాపూర్, కొండగావ్ జిల్లాల నుంచి డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) సభ్యులు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. ఈ ఆపరేషన్‌ను 'ఆపరేషన్ కగార్'గా పిలుస్తున్నారు, ఇది ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన అతిపెద్ద యాంటీ–నక్సల్ ఆపరేషన్‌లలో ఒకటిగా నిలుస్తోంది. ప్రస్తుతం కూంబింగ్ కొనసాగుతోంది. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ సెంట్రల్ మిలటరీ ఆపరేషన్స్ చీఫ్ నంబళ్ల కేశవరావు అలియాస్ బసవరాజు కూడా మరణించినట్లు అనుమానిస్తున్నారు.

దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. భద్రతా బలగాలు మాఢ్ ప్రాంతంలో పెద్ద ఎత్తున మావోయిస్టుల ఉనికిని గుర్తించిన తర్వాత ఈ ఆపరేషన్‌ను ప్రారంభించాయి. ఉదయం నుంచి కొనసాగిన ఈ ఎదురుకాల్పుల్లో మావోయిస్టులు తీవ్రంగా దెబ్బతిన్నారు. కొందరు మావోయిస్టులకు తీవ్ర గాయాలయ్యాయని, ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

# 2030 నాటికి 46 కోట్ల మంది యువతకు ఊబకాయం

హెచ్చరించింది. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 46 కోట్లకు పైగా కౌమారదశలో ఉన్నవారు (10–24 ఏళ్ల వయసు వారు) అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడతారని, అనేక ఇతర ఆరోగ్య, మానసిక సమస్యలను ఎదుర్కొంటారని అంచనా వేసింది. ఈ పరిస్థితి యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేసింది.లాన్సెట్ కమిషన్ 2016 తర్వాత యువత ఆరోగ్యం, శ్రేయస్సుపై విడుదల చేసిన రెండవ విశ్లేషణ ఇది. 2021 గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజ్ అధ్యయనం నుంచి సేకరించిన డేటా ఆధారంగా ఈ అంచనాలు రూపొందించారు. దీని ప్రకారం, 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 46.4 కోట్ల మంది యువత అధిక బరువు లేదా ఊబకాయం సమస్యతో ఉంటారని, ఇది 2015తో పోలిస్తే 14.3 కోట్లు ఎక్కువ అని నివేదిక స్పష్టం చేసింది. ముఖ్యంగా లాటిన్ అమెరికా, మధ్యప్రాచ్యంలోని అధిక ఆదాయ దేశాలలో మూడింట ఒక వంతు మంది యువత అధిక బరువుతో ఉంటారని పేర్కొంది. కొన్ని ఆఫ్రికా, ఆసియా దేశాల్లో గత మూడు దశాబ్దాల్లో ఊబకాయం 8 రెట్లు పెరిగినట్లు తెలిపింది. ఊబకాయంతో పాటు, యువతలో మానసిక రుగ్మతలు కూడా తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. 2030 నాటికి మానసిక రుగ్మతలు లేదా ఆత్మహత్యల కారణంగా 4.2 కోట్ల మందిని కోల్పోతామని, ఇది 2015 కంటే 20 లక్షలు ఎక్కువని అంచనా. హెచ్ఐవీ/ఎయిడ్స్, బాల్య వివాహాలు, అసురక్షిత శృంగారం, నిరాశ, పోషకాహార లోపం వంటి సమస్యలు కూడా యువత ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని కమిషన్ తెలిపింది. జార్జ్ వాషింగ్టన్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ సారా బైర్డ్ మాట్లాడుతూ, "పొగాకు, మద్యం వాడకం తగ్గడం, ఉన్నత విద్యలో చేరేవారి సంఖ్య పెరగడం వంటి సానుకూల అంశాలు ఉన్నప్పటికీ, ఊబకాయం, మానసిక ఆరోగ్య సమస్యలు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నాయి" అని అన్నారు. వాతావరణ మార్పులు, డిజిటల్ ప్రపంచం కూడా యువత ఆరోగ్యంపై కొత్త సవాళ్లను విసురుతున్నాయని కమిషన్ గుర్తించింది. ఈ సమస్యలను ఎదుర్కోవడానికి ప్రభుత్వాలు, విధానకర్తలు, ఆర్థిక సంస్థలు తక్షణ చర్యలు తీసుకోవాలని, యువత ఆరోగ్యం, శ్రేయస్సుపై పెట్టుబడులు పెట్టాలని నిపుణులు సూచించారు.

# మోదీకి మోకరిల్లారు

విశాఖపట్నం ఉక్కు కర్మాగారాన్ని వందశాతం మేర ప్రైవేటీకరించి తీరుతామంటూ గతంలో కేంద్ర ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. దాన్ని విక్రయించే దిశగా అడుగులు వేసింది. ఈ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను అడ్డుకోవడానికి విశాఖపట్నం సహా రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల ఇదివరకు జరిగిన నిరసన ప్రదర్శనలను గానీ, ఆందోళనలను గానీ కేంద్ర ప్రభుత్వం బేఖాతర్ చేసింది. ప్రైవేటీకరణ కోరల నుంచి ఈ ప్లాంట్ ను పరిరక్షించుకోవడానికి కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాయి. నిరసన దీక్షలు, రిలే నిరాహార దీక్షలనూ నిర్వహిస్తూ వస్తోన్నాయి. ఇవి రోజురోజుకూ తీవ్రతరమౌతోన్నాయి. అయినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీన్ని పట్టించుకోవట్లేదు. ఈ నేపథ్యంలో విశాఖ ఉక్కు కర్మాగారం కార్మిక సంఘాల నిరసనలకు సంఘీభావంగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధినేత్రి వైఎస్ షర్మిల ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. ఈ ఉదయం విశాఖపట్నం కూర్మన్నపాలెంలో గల కార్మికుల దీక్షా శిబిరాన్ని సందర్శించారు. అక్కడ ఆమరణ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ప్రసంగించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులను తొలగిస్తామిన, ప్రైవేటుపరం చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించుకుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోబోదని హెచ్చరించారు షర్మిల. కాంగ్రెస్ హయాంలో లాభాల్లో నడిచిన ప్లాంట్ బీజేపీ ప్రభుత్వం రాగానే నష్టాల్లోకి వెళ్ళిపోయిందని ధ్వజమెత్తారు.వేలాదిమంది కార్మికులు రోడ్డున పడ్డారని, అయినా కూడా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చోద్యం చూస్తోందంటూ మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఊడిగం చేస్తున్నారా? అంటూ ప్రశ్నించారు. కార్మికులను తొలగిస్తుంటే ఎందుకు అడ్డుకోవట్లేదని నిలదీశారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప్రయ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం– జనసేన– భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం, కూటమి సర్కార్ సమాధానం చెప్పాలని పట్టుబట్టారు. అకారణంగా విధుల నుంచి తొలగించిన 2,000 మంది కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో కార్మికులను తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్లాంట్ అమ్మేస్తుంటే తాము చూస్తూ ఊరుకోబోమని, కార్మికుల కోసం ప్రాణత్యాగానికైనా సిద్ధమని షర్మిల చెప్పారు. ఆంధ్రుల హక్కు– విశాఖ ఉక్కు నినాదంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటైందని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో ప్లాంట్ లాభాల్లో నడిచిందని, బీజేపీ ప్రభుత్వం రాగానే నష్టాలు మొదలయ్యాయని, ఆ పేరుతోనే దీన్ని అమ్మి వేయడానికి రంగం సిద్ధం చేసిందని షర్మిల విమర్శించారు. ఇందులో భాగంగానే ఉద్యోగాలను తొలగించడం, ముడి సరుకు అందకుండా కుట్రలు చేస్తోందని, ప్లాంట్‌కు సొంత మైన్ ఇవ్వకుండా అడ్డుకుటోందని షర్మిల మండిపడ్డారు. 11,000 కోట్ల రూపాయలు ఇచ్చి ఈ ప్లాంట్ ను ఉద్ధరించడం అనేది పచ్చి అబద్ధమని షర్మిల ధ్వజమెత్తారు. ఇచ్చినట్లే ఇచ్చి 8,000 కోట్ల బ్యాంక్ రుణాల కింద వెనక్కి తీసుకున్నారని అన్నారు. మరో 3,000 కోట్ల రూపాయలు ఇవ్వాలంటే 5,000 మంది ఉద్యోగులను తొలగించాలని కండీషన్ పెట్టారని గుర్తు చేశారు. ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన వైఎస్ షర్మిలను కొద్దిసేపటి కిందటే అరెస్ట్ చేశారు. ఆమెను అదుపులోకి తీసుకున్నారు. షర్మిల దీక్షను భగ్నం చేశారు. తమ వాహనంలో శిబిరం నుంచి తరలించారు. షర్మిల అరెస్టును కాంగ్రెస్ పార్టీ నాయకులు, విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మిక సంఘాల నాయకులు అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఆ సమయంలో తోపులాట చోటు చేసుకుంది. రాత్రి 9 గంటల సమయంలో పోలీసులు దీక్షా శిబిరానికి చేరుకున్నారు. దీక్షను విరమించాలంటూ షర్మిలకు విజ్ఞప్తి చేశారు. దీనికి ఆమె నిరాకరించారు. అకారణంగా తొలగించిన 2,000 మంది కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని ప్రజాస్వామ్య బద్ధంగా, గాంధేయ మార్గంలో దీక్ష చేస్తుంటే పోలీసులు భగ్నం చేయడం దారుణమని అన్నారు. ఒక మహిళ అని చూడకుండా అత్యంత పాశవికంగా అరెస్ట్ చేశారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. ఇది కూటమి ప్రభుత్వం చేసిన కుట్రగా అభివర్ణించారు. కార్మికుల పక్షాన ప్రశ్నించే గొంతుకను అణగదొక్కి, వారి పొట్ట కొట్టాలని చూస్తున్నారంటూ మండిపడ్డారు. ఆంధ్రుల హక్కు – విశాఖ ఉక్కును అందరూ కలిసి అమ్మేయాలన్ని పన్నాగాలు పన్నుతున్నారని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్రం కుట్రలు చేసుంటే ప్రశ్నించకుండా చంద్రబాబు, పవన్ కల్యాణ్.. ప్రధాని మోదీకి మోకరిల్లారని ఆరోపించారు. ఆంధ్రుల ఆత్మగౌరవం స్టీల్ ప్లాంట్ ను మోదీ కోసం తాకట్టు పెట్టారని వైఎస్ షర్మిల అన్నారు. దీక్షలు భగ్నం చేసినా, కార్మికులను భయపెట్టి సమ్మె విచ్ఛిన్నం చేసినా, రానున్న రోజుల్లో స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందని షర్మిల కార్మికులకు హామీ ఇచ్చారు.

# మన మధ్యనే దేశద్రోహులు

**- సిరాజ్, సమీర్, జ్యోతి...**

**హైదరాబాద్ :** ఒకడేమో దేశంపై కుట్ర చేశాడు. మానవ బాంబులను ఉపయోగించి వీలైనంత మందిని హతమార్చేందుకు ప్లాన్ చేశాడు. మరొకడు యాంటీ ఇండియా గ్రూపులో చేరి దేశంపై సైబర్ వార్‌కు దిగాడు. మరో కిలాడీ లేడీ.. యూట్యూబర్ ముసుగులో దేశ రహస్యాలను శత్రు దేశానికి అమ్మేసింది. ఇలాంటి 17 మంది దేశద్రోహులను గుర్తించిన పోలీసులు.. మిగిలిన వారి జాడ వెలికితీసే పనిలో పడ్డారు. అయితే కరుడు గట్టిన ఈ ద్రేశద్రోహులను.. శుద్ధపూసలని చెబుతున్నారు వారి కుటుంబ సభ్యులు.హైదరాబాద్‌లో పేలుళ్లకు కుట్ర చేసిన కేసులో సిరాజ్, సమీర్ అనే యువకులను అరెస్ట్ చేసిన ఎన్ఐఏ అధికారులు వారినుంచి ఉగ్ర సమాచారం రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. పేలుళ్ల కుట్రపై దర్యాప్తు కొనసాగుతున్న కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఐసిస్ భావజాలానికి ఆకర్షితులై పేలుళ్లకు సిద్ధపడ్డారు సిరాజ్, సమీర్. తన ఉనికిని చాటుకునేలా జనసాంద్రత ఎక్కువగా ఉన్నచోట భారీ పేలుళ్లకు కుట్ర చేశారు. దీనికి సంబంధించిన ఆధారాలను కూడా సేకరిస్తున్నారు ఎన్ఐఏ అధికారులు. అయితే ఇంత జరుగుతున్నా కూడా తన తమ్ముడు అమాయకుడని చెబుతోంది సమీర్ సోదరి ఆలియా. అతడికి లిఫ్ట్‌ను రిఫేర్ చేయడంతో తప్ప మరో విషయం తెలియదని వాపోతోంది.మరోవైపు వీడియోల మాటున విదేశీ గూఢచర్యం చేస్తూ పట్టుబడింది జ్యోతి మల్హోత్రా అనే యూట్యూబర్.

పాక్ ఏజెంట్లతో డీల్స్ కుదుర్చుకుని దేశ రహస్యాలను అమ్మేసింది. ఈమె కేసును విచారించే కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పెహల్గామ్ ఘటన వెనుక కూడా ఈమె హస్తం ఉందన్న అనుమానాలు బయటపడుతున్నాయి. మిలియన్ల కొద్దీ వ్యూస్‌తో సబ్ స్క్రైబర్స్‌నే కాదు పుట్టిన నేలనూ, కన్నవారినీ అడ్డంగా, నిలువునా మోసం చేసింది ఈ దేశద్రోహి. అయితే ఇంత చేసినా తన కుమార్తెపై ఇసుమంతైనా అనుమానం రాలేదంటున్నాడు ఆమె తండ్రి హరీష్. ఆమె ఢిల్లీ వెళ్లి వస్తున్నట్టు తనకు తెలుసు తప్ప.. పాకిస్తాన్‌కు వెళ్లిన విషయమే తనకు తెలియదంటున్నాడు.జ్యోతి, సమీర్, సిరాజ్‌లే కాదు నిత్యం మనతోనూ ఉండి మనపైనే కుట్రలు చేస్తున్నారు అనేక మంది దేశద్రోహులు. మన మధ్యనే మన చుట్టూ ఉంటూ.. నిశ్శబ్దంగా ఎవరి పనుల్లో వాళ్ళు ఉంటున్నారు. అయితే అదను చూసి దేశంపై దాడికి దిగుతున్నారు. ఇదే క్రమంలో సైబర్ టెర్రరిస్ట్‌గా మారిన జాసిమ్ అన్సారీ అనే వ్యక్తిని గుజరాజ్ ఏటీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో యాంటీ ఇండియా గ్రూపులో చేరి ప్రభుత్వ వెబ్‌సైట్ల్‌పై సైబర్ దాడులు చేశాడు ఈ దేశద్రోహి. ప్రస్తుతం ఇలాంటి ద్రోహుల జాడ కనిపెట్టే పనిలో పడ్డాయి భద్రతా దళాలు. శత్రుదేశంతో చేతులు కలిపి దేశంలో కుట్రలు చేస్తున్న ఇలాంటివారిని వలవేసి పట్టుకుంటున్నారు.

## జీలుగ విత్తనాలపై 50 శాతం రాయితీ

## - రైతులకు నేడు పంపిణీ

**- మండల వ్యవసాయ అధికారి : ప్రణీత**



బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని రైతులకు జీలుగ విత్తనాలను 50 శాతం రాయితీపై రైతులకు అందించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. 30 కిలోల బస్తా అసలు ధర రూ.4275 కాగా, రాయితీ తర్వాత రైతులు రూ.2137.50 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని మండల వ్యవసాయ అధికారి ప్రణీత ఒక ప్రకటన లో వెల్లడించారు. ఈ విత్తనాలను నేడు గురువారం ఉదయం నుంచి ఐకేపీ ఆధ్వర్యంలో విలాసాగర్ గ్రామైక్య సంఘం, ఎరువులు విత్తనాల డీలర్ ద్వారా పంపిణీ చేయనున్నట్లు, రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్ తీసుకుని విలాసాగర్ రైతు వేదిక వద్ద హాజరుకావాలని ఎం.ఏ.ఓ. ప్రణీత పేర్కొన్నారు.

## వీరాపురం రామలక్ష్మణ్ రావు కుటుంబాన్ని పరామర్శించిన మల్లు నందిని



సుజాతనగర్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి, ఖమ్మం పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జ్ వీరాపురం రామలక్ష్మణ్ రావు తండ్రి వీరాపురం వెంకటేశ్వర్లు అనారోగ్యంతో ఇటీవల అనారోగ్యంతో మరణించారు. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క వీరాపురం వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మల్లు అభిమానులు పాల్గొన్నారు.

## సీబీఐకు చుక్కలు చూపిస్తున్న జీవన్ లాల్

**హైదరాబాద్ :** చరిత్రలో తొలిసారిగా సిబిఐ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. అసలు తీయ లాగినా కూడా డొంక కదలకపోవడంతో విస్తు పోతున్నారు. ఈడీ అధికారులతో ఎన్నో ఆర్థిక అక్రమాలకు సంబంధించిన కేసులను చేదించిన చరిత్ర సీబీఐ కి ఉంది. కానీ ఇండియన్ రెవెన్యూ సర్వీస్ కు సంబంధించిన అధికారి జీవన్ లాల్ విషయంలో మాత్రం సిబిఐ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఆర్థిక అక్రమాలకు.. అవకతవకలకు.. లంచాలకు అలవాటు పడిన ఆయన.. ఇష్టానుసారంగా వ్యవహరించాడు. అడ్డగోలుగా సంపాదించి.. కోట్లకు పడగలెత్తాడు. అయితే ఇటీవల 70 లక్షల లంచానికి సంబంధించిన కేసులో సిబిఐ అధికారులకు అడ్డంగా దొరికిపోయిన ఆయన.. ఇప్పుడు జైల్లో ఉన్నప్పటికీ కూడా.. సిబిఐ అధికారులకు చుక్కలు చూపిస్తున్నాడు.వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ తనయుడిగా జీవన్ లాల్ అప్పటి అధికార పార్టీలో తెర వెనుక చక్రం తిప్పాడు. ఆయన ఏకంగా తెలంగాణ ఆదాయపు పన్ను శాఖలో కీలక పోస్టింగ్ సంపాదించాడు. ఆ తర్వాత ఇక్కడ పెద్ద పెద్ద కంపెనీలకు మేళ్ళు చేకూర్చాడు. దానికి ప్రతిగా భారీగా లంచాలు వసూలు చేశాడు. సాధారణంగా లంచాలను పరోక్షంగా అధికారులు వసూలు చేస్తుంటారు. కానీ జీవన్ లాల్ స్టైల్ మాత్రం దానికి పూర్తి విభిన్నం. లంచాల కోసం అతడు ఏకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. అంతేకాదు లంచాలను వసూలు చేస్తూ.. వాటిని తన బినామీ ల పేరు మీద నమోదు చేసేవాడు. షాపూర్జీ పల్లోంజీ గ్రూపునకు సంబంధించిన ఫైల్ క్లియరెన్స్ విషయంలో 70 లక్షల లంచాన్ని జీవన్ లాల్ డిమాండ్ చేశాడు. చివరికి ఆ వ్యవహారం కాస్త సిబిఐ దాకా వెళ్ళింది. దీంతో సిబిఐ దర్యాప్తు మొదలుపెట్టి జీవన్ లాల్ ను అదుపులోకి తీసుకుంది. ఆ తర్వాత అతని వ్యవహారాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుంటే సిబిఐ అధికారులకు మైండ్ పోయినంత పని అయింది. చివరికి అతడు వసూలు చేసిన లంచాలు.. రిజిస్ట్రేషన్ చేసిన ఆస్తులు.. ఇతర వ్యవహారాలు చూసి అధికారులకు దిమ్మ తిరిగిపోయింది. అయితే ఇదంతా ట్రైలర్ మాత్రమేనని.. అసలు సినిమా అంతకుమించి అనే రేంజ్ లో ఉందని సిబిఐ అధికారులు చెబుతున్నారు.. సాధారణంగా అధికారులు లంచాలు వసూలు చేస్తే.. వాటిని పరోక్షంగా వసూలు చేస్తుంటారు. జీవన్ లాల్ మాత్రం వసూలు చేసిన లంచాలను స్థిరాస్తులను కొనుగోలు చేయడానికి ఉపయోగించాడు. పైగా వాటిని తన బినామీ ల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించాడు. ఇంకా కొన్ని ఆస్తులునైతే తన భార్య తరఫున బంధువుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకుని.. ఒరిజినల్ డాక్యుమెంట్స్ తన వద్ద పెట్టుకున్నాడు. అనధికారికంగా తెలిసిన సమాచారం ప్రకారం జీవన్ లాల్ ఆస్తులు వందల కోట్లల్లో ఉంటాయని తెలుస్తోంది. హైదరాబాద్ మాత్రమే కాకుండా.. ఏపీలోని విజయవాడ, విశాఖపట్నం.. ఇతర ప్రాంతాలలో అతడికి భారీగా ఆస్తులు ఉన్నట్టు తెలుస్తోంది. లంచాలకు సంబంధించిన కేసులో ఒక అధికారిని అదుపులోకి తీసుకోవడం సిబిఐ చరిత్రలో తొలిసారి. అయితే లంచాల వ్యవహారంలో జీవన్ లాల్ మాత్రమే ఉన్నాడా.. ఇంకా ఎవరైనా ఉన్నారా.. అనే కోణంలో సిబిఐ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## భవబంధచ్ఛిదే తస్మై స్పృహయామి న ముక్తయే

**- భవాన్ ప్రభురహం దాస ఇతి యత్ర విలుప్యతే**

**(చైతన్య చరితామృత, ఆది లీల 6.42)**

'ఓ ప్రభూ! మోక్షం ప్రసాదించాలనుకుంటే ప్రసాదించండి. కానీ, నేను మాత్రం మీ దాస్యభావాన్ని కోల్పోవడాన్ని మాత్రం అస్సలు ఆశించను' అని కోరాడట హనుమ. అంతటి దాస్యభక్తి వీరాగ్రణి ఆంజనేయుడు. ఒకసారి శ్రీరాముడు అగస్త్యమునితో.. 'వాలి, రావణుల శక్తులు.. హనుమంతుడి బలానికి సమానంగా రావు. శక్తి, బుద్ధి, సహనం, ధైర్యం, విజ్ఞానం- ఇవన్నీ ఆంజనేయుడిలో సమపాళ్లలో ఉన్నాయి. లంకను జయించి, సీతామాత సందేశాన్ని తెచ్చిన ఘనత పూర్తిగా అంజనీపుత్రుడిదే' అని అన్నాడట. రామాయణ, భాగవతాది శాస్త్రాల్లో హనుమంతుడి అసామాన్యమైన సాహసోపేత కృత్యాలెన్నో కనిపిస్తాయి. వాస్తవానికి అసంఖ్యాకమైన హనుమంతుడి లీలలను వర్ణించడం మనకు సాధ్యం కానిది. అయితే, నిత్యం శ్రీరాముడి గుణగణ వైభవాన్ని స్తుతించడం హనుమలో ఒక గొప్ప గుణంగా అభివర్ణించవచ్చు. ఎక్కడ శ్రీరామకథా గానం చేస్తారో.. అక్కడ హనుమంతుడు కూడా ఆసీనుడై భక్తుల సేవా సంకల్పాన్ని మరింత బలపరుస్తాడని శాస్త్రాలు చెబుతున్నాయి.యత్ర యత్ర రఘునాథ కీర్తనం తత్ర తత్ర కృతమస్తకాంజలిం బాష్పవారి పరిపూర్ణ లోచనం మారుతిం నమత రాక్షసాంతకమ్ రామనామ గానం ఎక్కడైతే జరుగుతుందో అక్కడ హనుమంతుడు కూడా ఉంటాడన్నది భక్తుల నమ్మకం. ఈ భక్తాగ్రేసరుడు భక్తకోటికి విలువైన సూచన చేశాడని భాగవతం ద్వారా తెలుస్తుంది. సురోవసురో వాప్యథ వానరో నరః సర్వాత్మనా యః సుకృతజ్ఞముత్తమమ్ భజేత రామం మనుజాకృతిం హరిం య ఉత్తరాననయత్కోసలాన్దివమితి (శ్రీమద్భాగవతం 5.19.8) 'సురులు గానీ, అసురులు గానీ, నరులు గానీ, వానరులు గానీ, మానవమాత్రునిగా ఈ లోకంలో అవతరించిన దేవాదిదేవుడైన ఆ శ్రీరామచంద్ర ప్రభువును ఆరాధించాలి. భక్తుడు ఆచరించే తృణమాత్రపు సేవనైనా ప్రేమతో స్వీకరించే ఆ స్వామిని సేవించడానికి కఠోర తపస్సులు ఆచరించ అవసరం లేదు. భగవంతుడు ప్రీతి చెందితే, తన భక్తుడికి సార్థకత చేకూరినట్టే. రామచంద్రుడు అయోధ్య వాసులందరికీ తన స్వధామాన్ని (వైకుంఠాన్ని) అనుగ్రహించాడు' అని పలికిన హనుమంతుడి మాటలు రామభక్తులకు కొండంత బలాన్నిస్తాయి. ఈ కలియుగంలో భగవంతుడిని ప్రసన్నం చేసుకోవడానికి అత్యుత్తమ మార్గం హరినామ సంకీర్తన. ఆంజనేయుడిలా మనం కూడా సేవా దాస్యభావంతో 'హరే కృష్ణ.. హరే రామ' మహామంత్రాన్ని జపిద్దాం. 'హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే హరే రామ హరే రామ రామ రామ హరే హరే' ఈ మంత్రం ద్వారా మనం కూడా శ్రీరాముడి సమీపాన్ని పొందగలం. హనుమంతుడి ఆశీస్సులతో మన భక్తి మరింత పరిపక్వమవుతుంది.

# ఇంకా ఎన్నేళ్లు...

# ఉగ్రవాదానికి మతంతో సంబంధం ఏంటి.?

**- రాజకీయాల్లో ఆయుధమైన మతం - సామాన్య ప్రజల మధ్యన రాజకీయ చిచ్చులు**

**- మహిళలను కించపరుస్తూ రాజకీయ నేతల వ్యాఖ్యలు**

భారతదేశం అంటే భిన్నత్వంలో ఏకత్వం. హిందూముస్లింలా ఐక్యతకు పుట్టినిల్లు భారత దేశం. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారత దేశంలో స్త్రీకి దక్కని మర్యాద. మతాల పేరుతో రాజకీయం. రాజకీయంగా ఎదగాలంటే స్త్రీని కించపర్చడమే నా..? ఒక కులాన్ని కానీ.. ఒక మతాన్ని కానీ ఉద్దేశించి మాట్లాడుతున్నప్పుడు ఆ కులానికి లేదా మతానికి చెందిన సంఘాలు మనోభావాలు దెబ్బతిన్నాయని రోడ్డెక్కేస్తున్నారు. మనోభావాలు మరి స్త్రీలకు ఉండవా? ఇలాంటి రాజకీయ నాయకులు ప్రజా సేవకు అర్హులా? అని ప్రశ్నిస్తే నేను ముమ్మాటికి కాదనే అంటాను మరి మీరు? భారత దేశంలో హిందూ ముస్లింల మధ్య చిచ్చుపెట్టే విధంగా రాజకీయనేతలను ఏమనాలి..? అసలేం జరిగింది.

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22న ఉగ్రదాడి జరిగింది. ఈ దాడిలో దాదాపు 25 మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఈ దాడిలో ఒక నవ వధువు తన భర్తను కోల్పోయింది. దాడి అనంతరం భర్త మృతదేహం పక్కన కూర్చొని కన్నీళ్లు పెట్టుకు ఆ నవవధువు బాధ.. యావత్ ప్రపంచాన్ని కదిలించింది. ఉగ్రవాదాన్ని నిందించింది. భారతదేశం ఒక్క సారిగా ఉలిక్కిపడింది. ఆమె కన్నీరు పారి ఏరులైంది. ఆ సీన్ చూసిన వారందరి రక్తం ఉడికింది. భారతదేశంలో అధికార పార్టీలతో పాటు అన్ని రాజకీయ పార్టీల నేతలు గుర్రుమన్నారు. దీనికి కారణమైన పాకిస్తాన్ పై దుమ్మెత్తిపోశారు. దాడి అనంతరం ఇంటర్వ్యూలో వెళ్లి మోడీకి చెప్పమన్నారు అంటూ భర్తను కోల్పోయిన ఓ మహిళ కన్నీటి పర్యంతమైంది. అదేసమయంలో ఉగ్రవాదులకు, ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కి బుద్ధి చెప్పాలని భారత ప్రభుత్వం పాకిస్తాన్‌తో 1960లో కుదిరిన సింధు నదీ జలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన ఏప్రిల్ 23న జరిగిన క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ (సీసీఎస్) సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. సీమాంతర ఉగ్రవాదానికి పాకిస్తాన్ మద్దతు ఇవ్వడం ఆపే వరకు ఈ తాత్కాలిక నిషేధం అమలులో ఉంటుంది" అని విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ చెప్పారు.

### ఆపరేషన్ సిందూర్

పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి భారతదేశం ప్రతీకారం తీర్చుకుంది. భారత దళాలు పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడమే కాకుండా 100 మందికి పైగా ఉగ్రవాదులను హతమార్చాయి. మే 6న తెల్లవారు జామున ఆపరేషన్ సిందూర్ ను భారత ప్రభుత్వం మొదలు పెట్టింది. ఉగ్రవాదుల చేతిలో సిందూర్ పోగొట్టుకున్న ఆడవాళ్ళకు గుర్తుగా ఆపరేషన్ సిందూర్ నామకరణం చేసింది భారత ప్రభుత్వం. ఆపరేషన్ సిందూర్ ను ఇద్దరు మహిళలు ప్రతిష్టమకంగా పూర్తి చేసి దేశానికి రక్షణగా నిలిచారు. ఈ ఆపరేషన్ సింధూర్ ఒక ప్రత్యేకమైన సైనిక కార్యక్రమం, ఇది భారతీయ మహిళల ధైర్యా, సాహసాన్ని చాటి చెప్పింది. ఈ కార్యక్రమం సోఫియా ఖురేషి, వ్యోమికా సింగ్ అనే ఇద్దరు మహిళలను యావత్ భారత దేశం ప్రశంసించింది. కల్నల్ సోఫియా ఖురేషి ప్రస్తుతం లెఫ్టినెంట్ కల్నల్ హోదాలో ఉన్నారు, కాగా వ్యోమికా సింగ్ భారత వైమానిక దళంలో వింగ్ కమాండర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కల్నల్ సోఫియా ఖురేషి ఉత్తమ నాయకురాలిగా పేరు గడించారు. ఆమె పూణేలో నిర్వహించిన 'ఎక్సర్‌సైజ్ ఫోర్స్ 18' అనే అంతర్జాతీయ సైనిక విన్యాస కార్యక్రమంలో భారత బృందానికి నాయకత్వం వహించిన తొలి మహిళా అధికారిగా చరిత్ర సృష్టించారు. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతున్న తరుణంలో అమెరికా కలుగజేసుకుని ఇరుదేశాలు దాడులు నిలిపి వెయ్యడానికి కారణమైంది. ప్రజలు మహిళా సింహాలనీ సోఫియా ఖురేషి, వ్యామిక సింగ్ లని పిలుస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉంది. అమెరికా కలుగజేసుకుని యుద్ధం ఆగిపోవడంతో కొంతమంది నిరుత్సాహ పడినా.. శాంతి యుతంగా మెలగాలని కోరుకున్న ప్రజల మనసులు కుదుటపడ్డాయి.

### రాజకీయ చిచ్చులు..

ఆపరేషన్ సిందూర్ ఆగిపోవడంతో కొంతమంది నిరుత్సాహపడ్డాడు. కొంతమంది సంతోష పడ్డారు. యావత్ ప్రపంచం ఇండియాను గొప్పదేశంగా పొగుడుతూ.. ఇండియా వైపు మొగుచూపుతున్నా.. ఇండియాలో రాజకీయం ఇంగ్లీష్ వాడు వాడుకుని, వదిలిపోయినా విభజించు పాలించు అనే నినాదాన్ని కొనసాగిస్తోంది. కొంతమంది రాజకీయనేతలు, కొన్ని రాజకీయ పార్టీలు, మతాల పేరుతో సామాన్య ప్రజలు మధ్య చిచ్చులు పెడుతున్నారు. ఇక రాజకీయంలో అవకాశం దొరికిన ప్రతిసారి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. రాజకీయం కూడా విద్యతో ముడిపడి ఉంటే.బహుశా ఈ మహానుభావులకు మాట్లాడే అవకాశం ఉండేది కాదేమో.. అలా లేదుకాబట్టే అవసరం ఉన్న ప్రతిసారి ఆడవాళ్ళని హేళన చేస్తూ.. అవసరం ఉన్నా లేకపోయినా మతాన్ని చేర్చుతూ చిచ్చు పెడుతున్నారు. ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి విజయ్ షా ప్రసంగిస్తూ, "వాళ్లు (ఉగ్రవాదులు) మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచేసి వితంతువుల్ని చేశారు. వాళ్ల (ఉగ్రవాదుల) మతానికి చెందిన సోదరిని సైనిక విమానంలో మోదీజీ పాక్‌కు పంపించి పాఠం నేర్పించారు" అంటూ కర్నల్ సోఫియా ఖురేషీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. మంత్రి వ్యాఖ్యలు అత్యంత సిగ్గుచేటుగా, కించపరిచేవిగా ఉన్నాయని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ఈ క్రమంలో మంత్రి క్షమాపణలు చెప్పినప్పటికీ మహిళా సంఘాలు, కొంతమంది మహిళలకు మంత్రినీ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. స్త్రీని దేవతగా పూజించే దేశంలో స్త్రీని అవమానించే రాజకీయం అంతరించి పోవాలి. ప్రజలందరూ సమానమని భావించే రాజకీయ నేతలు రావాలని కోరుకుంటున్నారు. భారతదేశంలో పుట్టిన ముస్లింలు అందరూ ఉగ్రవాదులే అన్నట్టు మంత్రి చేసిన వ్యాక్యాలు.. ముస్లిం మహిళలను మాత్రమే కాదు.. భారత ముస్లిం అందరిని అవమాన పరిచాయి. ప్రాణం తీసాక క్షమాపణలు చెబితే ప్రాణం తిరిగి వస్తుందా.. భారత దేశ ముస్లింలపై రాజకీయనేతలు చేసే వ్యాఖ్యలను ఖండించాలి.. ఇలాంటి మాటలు ఇంకే రాజకీయ నాయకులు మాట్లాడకుండా తగిన చర్యలు తీసుకోవాలి. భారత దేశం అంటే ఒక మతానికి, ఒక కులానికి చెందినది కాదు.. ఇక్కడ అన్ని మతాల ప్రజలకు జీవించే హక్కు ఉంది. రాజకీయనాయకులు దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మతాల మధ్య చిచ్చు పెట్టే వ్యాఖ్యాలు చేయకుండా ఉండాలని ఆశిద్దాం.. జై హింద్.. జై భారత్, మేరా భారత్ మహాన్



**కవిరత్న అమీనా కలందర్**
**సీనియర్ జర్నలిస్ట్**

# పంట మార్పిడి పాటించండి - సుస్థిర ఆదాయం పొందండి

**- జిల్లా ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్**

**- డా. కె. మదన్ మోహన్ రెడ్డి**

**-బోయినిపల్లి లో ఘనంగా "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం**



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక లో బుధవారం వానాకాలం సాగుకు రైతులను సిద్ధం చేయడంతో పాటు మెరుగైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించే లక్ష్యంతో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని కరీంనగర్ జిల్లా ఏరువాక కేంద్రం, వ్యవసాయ శాఖతో సంయుక్తంగా కలిసి చేపట్టింది. ఈ సందర్భంగా జిల్లా ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పంట మార్పిడి పాటించడం ద్వారా రైతులు సుస్థిర ఆదాయం పొందగలరని సూచించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వేములవాడ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు రామారావు మాట్లాడుతూ యూరియా వినియోగాన్ని తగ్గించడంతో పాటు సమగ్ర నీటి యాజమాన్యాన్ని పాటించాలని రైతులకు సూచించారు. రాబోయే నెల రోజులలో జిల్లాలో పలు గ్రామాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.

కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, రావేప్ విద్యార్థినులు రైతులకు ఆరు ముఖ్య సూత్రాలు వివరించారు:

- **తక్కువ యూరియా వాడండి - సాగు ఖర్చు తగ్గించండి**
- **అవసరానికి అనుగుణంగా రసాయనాలను వినియోగించండి**
- **నేల ఆరోగ్యాన్ని కాపాడండి**
- **రశీదులను భద్రపరచండి - నష్టపరిహారం పొందండి**
- **సాగు నీటిని ఆదా చేయండి - భావితరాలకు అందించండి**
- **పంట మార్పిడి పాటించండి - స్థిర ఆదాయం పొందండి**
- **చెట్లు పెంచండి - పర్యావరణాన్ని కాపాడండి అని సూచించగా**

రైతులు ఈ ఆరు సూత్రాలను పాటించనున్నట్లు ప్రతిజ్ఞ చేశారు. మండల వ్యవసాయ అధికారి ప్రణీత ఫార్మర్ రిజిస్ట్రీ అవసరాన్ని వివరించి రైతులతో నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ కార్యక్రమంలో డా. ఎం. రాజేంద్ర ప్రసాద్,మండల పశు వైద్యాధికారి సతీష్, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీదేవి,లక్మణ్, రావేప్ విద్యార్థినులు, పలువురు ఉత్తమ రైతులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ చలువే దేశం అభివృద్ధి:ఎమ్మెల్యే

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) భారత మాజీ ప్రధాని,భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బాలంరాయి చౌరస్తాలో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే శ్రీగణేష్.అలాగే స్వర్గీయ రాజీవ్ గాంధీ చిన్న వయసులోనే ప్రధానిగా దేశానికి సేవలు అందించారని, భారతదేశం సాంకేతికతంగా ఇంత అభివృద్ధి చెందిందంటే కేవలం ఆయన సెన్సెక్స్. రాజీవ్ దూరదృష్టితోనే భావితరాలకు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిందన్నారు ఎమ్మెల్యే. ఆయన నేతృత్వంలోనే టెలికమ్యూనికేషన్ రంగంలో విప్లవానికి బీజం పడిందని, నేడు దేశం ఐటి రంగంలో ప్రపంచంలో సత్తా చాటుతుందన్నా దానికి ఆధ్యం పోసింది అప్పటి రాజీవ్ శాస్త్ర సాంకేతిక రంగానికి ఇచ్చిన ప్రాధాన్యంని దేశ ప్రజలు మర్చిపోవద్దు అంటూ వాస్తవాలు వెల్లడించారు. దేశంలో యువత సాధికారిత కోసం వారి ఓటు హక్కును 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించారని, జవహర్ నవోదయా విద్యాలయాలు స్థాపించి గ్రామీణ ప్రాంతాలలోని ప్రతిభావంతులకు నాణ్యమైన విద్య అందేలా కృషి చేశారు. అలాగే స్థానిక సంస్థలను బలోపేతం చేయడానికి 73, 74 వ రాజ్యాంగ సవరణల ద్వారా పంచాయితీ రాజ్ వ్యవస్థకు రాజ్యాంగ హోదా కల్పించడాన్ని గుర్తు చేశారు. అప్పట్లోనే మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించారని,వీటితో పాటు ఆర్థిక సంస్కరణలు, దేశంలో కల్లోల పరిస్తితులు నెలకొన్నప్పుడు శాంతి స్థాపన కోసం ఆయన చేసిన కృషి అద్వితీయం అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్



సీనియర్ నాయకులు పాల్గొన్నారు.సికింద్రాబాద్ నియోజకవర్గంలో మండలం రోజుల పాటు హనుమాన్ దీక్ష చేపట్టిన భక్తులు తుకారంగేట్, పహాడి హనుమాన్ దేవాలయంలో ఇరుముడులు కట్టుకొని కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనానికి వెళుతున్న సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని స్వామిలకు వీరాంజనేయ స్వామి ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయి. మండల దీక్షతో భగవంతుని నామస్మరణం చేస్తూ



నిత్యం ధూపదీప నైవేద్యాలు సమర్పించి స్వామి భక్తికి పాత్రులైయ్యారు.ఈ కార్యక్రమానికి హజరయ్యారైనందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. అలాగే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వాములందరికి కొండగట్టులో ఆంజనేయస్వామి దర్శనంతో పాటు ఆయన కృపకు పాత్రులు కావాలని దీక్ష చేపట్టిన స్వాముల కోరికలు తీరాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. స్వామి వారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజల పై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలు,ఆయురోరాగ్యోలు కలగాలని,ప్రస్తుతం దేశం ఉన్న పరిస్థితులలో దేశం కోసం పోరాడుతున్న సైనికులకు కూడా ఆంజనేయ స్వామి దీవెనలు ఉండాలని ఎమ్మెల్యే కోరుకున్నారు.ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు.

## భారతీయ రాజనీతిజ్ఞుడు రాజీవ్ గాంధీ

**- మంధని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్.**



మంథని ( ప్రశ్న న్యూస్) భారతీయ రాజనీతిజ్ఞుడు రాజీవ్ గాంధీ అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. బుధవారం మంథనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ సేవకు తనను తాను అంకితం చేసుకున్న మహానీయుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. 1984 నుంచి 1989 వరకు రాజీవ్ గాంధీ భారత దేశ ప్రధానమంత్రిగా పనిచేశారని అన్నారు. 1985 లో పార్టీ ఫిరాయింపు ల నిరోధక చట్టాన్ని తీసుకువచ్చారన్నారు. అంతేగాకుండా కాంగ్రెస్ సందేశ్ యాత్ర, భారత్ యాత్ర ద్వారా మాస్ కనెక్ట్ కార్యక్రమాలు, అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. దేశంలో ఐటి వ్యవస్థ అభివృద్ధికి అంకురార్పణ చేసింది రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశంలో ప్రతి ఒక్కరి చేతిలో మొబైల్ ఫోన్, లాప్ ట్యాప్ కనపడుతుందంటే అది రాజీవ్ గాంధీ ఘనతే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వొడ్నాల శ్రీనివాస్, గొటికార్ కిషన్. జీ, కుడుదుల వెంకన్న, పేరవేన లింగయ్య, కొండ శంకర్, మంథని సత్యనారాయణ, ఆకుల కిరణ్, శ్రీపతి బాణయ్య, ఊదరి శంకర్, , కాసిపేట బాపు, అయిలి శ్రీనివాస్, తోకల మల్లేష్, మెండె రాజయ్య, నాగుల రాజయ్య, మంథని శ్రీనివాస్, బండారి ప్రసాద్, వేల్పుల రాజు, మంథని కరుణకృష్ణ, ఎరుకల మధు, మబ్బు తిరుపతి, దాసరి గట్టయ్య, లైశెట్టి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పుట్ట మధుపై ఆగ్రహం వ్యక్తం చేసిన
# మండల పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్

**- నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించినా వడ్నాల శ్రీనివాస్**

**- రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయన్న కొత్త శ్రీనివాస్**

**- తల్లి లాంటి ఐఏఎస్ శైలజ రామయ్యర్ పై తప్పుడు కూతలు కూస్తే ఖబర్దార్ అని చెప్పిన వోడ్నాల శ్రీనివాస్**

మంథని (ప్రశ్న న్యూస్) మంథని పట్టణంలో మంత్రి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు బుధవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... పెద్ద పల్లి ఎంపీ పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ ప్రోటోకాల్ విషయంలో మా కాంగ్రెస్ పార్టీకి పుట్ట మధుకు ఏమి సంబంధం. అది మా కాంగ్రెస్ పార్టీ అంతర్గత సమస్య అని దాని గురించి మీకెందుకని మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధు పై విరుచుక పడ్డారు. మా కాంగ్రెస్ పార్టీలోని మీరు సభ్యులైతే కండువా వేసుకొని ఎంపీ గురించి మాట్లాడాలని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి ఆధి నాయకత్వం ఉందనీ మండలం నుండి జిల్లా వరకు జిల్లా నుండి రాష్ట్రం వరకు రాష్ట్రంలోని కేంద్రం వరకు ఉందని మా అధినాయకత్వంలో పనిచేసే మేము ఫోటో కాల్ విషయంపై రాద్ధాంతం చేయడం ఏంటని మీ పార్టీకి సంబంధంలేని విషయం గురించి పుట్ట మధుకర్ మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. పది సంవత్సర కాలంలో మీ టీఆర్ఎస్ ప్రభుత్వంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న కేటి రామారావు ఐఏఎస్ శైలజ రామయ్యార్ ను వదినమ్మ అని గౌరవంగా . ఆమెను సంబోధిస్తే... పుట్ట మధు మాత్రం ఆమెపై ఎస్సీ,ఎస్టి కేసు పెట్టమనడం ఏంతవరకు సమంజసమని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంకట స్వామి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాజకీయ బిక్ష పెడితే... పార్టీ సిద్ధాంతాలను. అది నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ ఉండడమేంటని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. మరి మీ టిఆర్ఎస్ కవితక్క లిక్కర్ కేసులో జైలుకు వెళితే ఆ ఈ డి ఆఫీసు ముందు మీరు ఎందుకు ధర్నా చేయలేదు కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. ఎంపీ ఫోటో కాల్ చిన్న



విషయాన్ని ఢిల్లీలో ధర్నా చేస్తా అనడం చాలా విడ్డూరంగా ఉంది అని కాంగ్రెస్ నాయకులు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్, సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మంథని మాజీ సర్పంచ్ వడ్నాల శ్రీనివాస్ ,మంథని మాజీ ఎంపీపీ కొండ శంకర్, కుడుదుల వెంకన్న, రామ్ రాజశేఖర్, వేల్పుల రాజయ్య , పేరవీణ లింగయ్య, ఆకుల కిరణ్, మంథని సత్యం, మంథని శ్రీనివాస్, బండారి ప్రసాద్ గోటికారి, కిషను ,ఎరుకల మధు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆధునిక భారత శిల్పి స్వర్గీయ
## రాజీవ్ గాంధీకి ఘన నివాళులు

**- రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఆదర్శం**

**- వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ నేతలు**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని తిప్పాపురంలో బుధవారం రాజీవ్ గాంధీ విగ్రహానికి పుష్పాంజలి అర్పించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్,అర్బన్ అధ్యక్షులు పిల్లి కనకయ్య పాల్గొని ఘనంగా నివాళులు సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశ అభివృద్ధిలో రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశానికి ఆధునికతను తీసుకురావడంలో, సాంకేతిక రంగాల అభివృద్ధిలో ఆయన పోషించిన పాత్ర ఎనలేనిదని కొనియాడారు. టెలికాం, కంప్యూటర్ రంగాల్లో విప్లవాత్మక మార్పులకు ఆయన బీజం వేసినట్లు గుర్తుచేశారు.శాంతి, ప్రజాస్వామ్య విలువలకు రాజీవ్ గాంధీ తన జీవితం అంకితం చేశారని, యువతకు అవకాశాలు కల్పించి ఓటు హక్కును 21 నుండి 18 సంవత్సరాలకు తగ్గించారని తెలిపారు. పంజాబ్ ఒప్పందం, భారత్–శ్రీలంక ఒప్పందం వంటి శాంతి ప్రయత్నాలు ప్రపంచమంతటా ప్రశంసలు పొందాయని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరంపు రాకేష్, నాయకులు కూరగాయల కొమురయ్య, చిలుక రమేష్ ,కత్తి కనకయ్య, వస్తాది కృష్ణ, ఎర్రం ఆగయ్య, చిలివేరి శ్రీనివాస్, తోట రాజు, సాబీర్, నాగుల మహేష్, అక్కనపెల్లి నరేష్, అనపట్ల ప్రభాకర్, ముప్పిడి శ్రీధర్, వలి, నాగుల రాము,దాడి మల్లేశం, అరుణ్ తేజ చారి,అంబటి చందు, కొత్త అనిల్, ఎర్ర శ్రీనివాస్, బొమ్మ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి ఆధునిక సాంకేతిక మార్గాన్ని
## చూపిన నేత స్వర్గీయ రాజీవ్ గాంధీ

**- వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**

**- వకులాభరణం శ్రీనివాస్**

**- రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతిని పురస్కరించుకొని రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్ మాట్లాడుతూ "ఆనాడు అత్యంత యవ్వనంలోనే దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ, భారతదేశానికి ఆధునిక సాంకేతిక మార్గం చూపారు. టెక్నాలజీ, కంప్యూటర్స్, మొబైల్ నెట్వర్కింగ్ వంటి రంగాలలో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు. శాస్త్ర సాంకేతిక రంగ పితామహుడిగా రాజీవ్ గాంధీ గుర్తించబడతారు" అని అన్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్, యూత్ రూరల్ అధ్యక్షుడు రోమాల ప్రవీణ్ కుమార్, ఎస్సీ సెల్ రూరల్ అధ్యక్షుడు నేదురి రమేష్, మాజీ సర్పంచ్ పిట్టల వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు గుడిసె శంకర్, నాయకులు విష్ణు, ప్రవీణ్, వేల్పుల రాజు, సుధీర్, కమలాకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక,విద్యా,పంచాయతీ రాజ్ బలోపేతానికి
# రాజీవ్ గాంధీ కృషి చిరస్మరణీయం

**- చొప్పదండి ఎమ్మెల్యే**

**- డాక్టర్ మేడిపల్లి సత్యం**

**- రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే నివాళులు...! పండ్లు పంపిణీ..!!**

బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్) స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని చొప్పదండి నియోజకవర్గంలోని బోయినిపల్లి మండలం, తడగొండ గ్రామంలో బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నివాళి కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఆయన, అనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



మాట్లాడుతూ – "రాజీవ్ గాంధీ భారతదేశానికి ఆధునికతను తీసుకొచ్చిన దృష్టికోణమున్న నాయకుడు. టెక్నాలజీ,విద్యా, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైనది. యువతకు ఆయన మార్గదర్శకుడిగా



నిలిచారు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, తడగొండ గ్రామ ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నాయకులు రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

## పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ
## ఆత్మ విమర్శ చేసుకోవాలని .

**గోటికారి కిషన్ డిమాండ్ చేశారు**



మంథని ( ప్రశ్న న్యూస్) పెద్దపల్లి ఎంపీ పార్లమెంట్ సభ్యులు గడ్డం. వంశీకృష్ణ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు గారి నీ లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేయడము అర్థరహితం గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం మంత్రి వారి సోదరులు శ్రీను. బాబు విశేషంగా కృషి చేసిన విషయం వంశీకృష్ణ తెలియదా పార్టీ అంతర్గత విషయాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలి కానీ బజార్లో పడడం పార్టీ ప్రతిష్టకు దెబ్బ కదా రాజకీయాల్లో భవిష్యత్తు ఉన్న ఎంపీ వంశీకృష్ణ ఇలా మాట్లాడడం ఎంతవరకు సమంజసం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును విమర్శించే స్థాయి ఎంపీ వంశీకృష్ణ కి లేదు ఇప్పటికైనా పార్టీ లైన్ ప్రకారము నడుచుకోవాలి అన్ని వర్గాలను మెప్పించాలని ఆర్టిస్టులతో ప్రెస్ మీట్ లు పెట్టించడం ధర్నాలు చేయించడం క్షమించరాని నేరంగా పరిగణించ వలిసి వస్తుంది. వ్యక్తి ప్రతిష్టను కాపాడుకోవడం కాదు పార్టీ ప్రతిష్టను కాపాడడం ముఖ్యం ఎంపీ గడ్డం వంశీ కృష్ణ తన పద్ధతులు మార్చుకోవాలని అందరిని అన్ని వర్గాలను కలుపుకొని అభివృద్ధి విషయంలో పోటీ పడాలని మంథని నియోజకవర్గం కార్యకర్తలను విభజించి వాళ్లచే పత్రిక ప్రకటనలు ఇవ్వడం సరైన పద్ధతి కాదని మంథని సీనియర్ నాయకులు గోటికారి. కిషన్ విజ్ఞప్తి చేస్తున్నారు

## నేడు నిర్వహించే "హిందూ ఏక్తా యాత్ర"ను
## విజయవంతం చేయండి

**- బీజేపీ వేములవాడ పట్టణ అధ్యక్షులు: రాపెల్లి శ్రీధర్**




వేములవాడ,(ప్రశ్న న్యూస్) శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా కరీంనగర్లో నేడు గురువారం నిర్వహించనున్న "హిందూ ఏక్తా యాత్ర" ను విజయవంతం చేయాలని వేములవాడ బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 15 సంవత్సరాలుగా కరీంనగర్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో ఈ యాత్రను ఘనంగా నిర్వహిస్తున్నామని, హిందూ సమాజాన్ని సంఘటితం చేయాలనే లక్ష్యంతో ఈ యాత్రకు ప్రాధాన్యత కల్పిస్తున్నామని పేర్కొన్నారు.వేములవాడ పట్టణం నుండి పెద్ద ఎత్తున హిందూ సోదరులు స్వచ్ఛందంగా పాల్గొని నేటి యాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. హిందువులందరం బంధువులుగా, ఏకతాటిపై నడుచుకుంటూ హిందూ ఏక్తా యాత్ర విజయవంతానికి ప్రతి ఒక్కరూ తోడ్పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.

## రాజన్న గుడి చెరువులో
## రెండు మృతదేహాలు లభ్యం



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని ప్రసిద్ధ రాజన్న ఆలయ గుడి చెరువులో బుధవారం మధ్యాహ్నం రెండు గుర్తు తెలియని మృతదేహాలు లభ్యమయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని, గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాలను వెలికితీశారు. మృతుల్లో ఒకరు సుమారు 55-60 సంవత్సరాల వయస్సులో ఉండగా, మరొకరు 35-40 సంవత్సరాల మధ్య వయస్సులో ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. ప్రాథమిక విచారణలో ప్రమాదవశాత్తూ నీటిలో పడి మరణించారా? లేక మరేదైనా కారణముందా? అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నామని, ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు, పూర్తి వివరాల కోసం దర్యాప్తు కొనసాగుతోందని వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు.




## రాజీవ్ గాంధీకి
## నివాళులు అర్పించిన:మార్కెట్ ఛైర్మన్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ కార్యాలయంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ కి నివాళులర్పించిన మార్కెట్ ఛైర్మన్ రాగిరి ఆనంద్ బాబు తో పాటు వైస్ చైర్మన్ దేవేందర్ కమిటీ సభ్యులు.ఆనంద్ బాబు మాట్లాడుతూ దేశానికి గాంధీ కుటుంబం సేవలు మరువలేనివి,అదిగాక వారి జీవితాలను బలిదానం చేసిన గొప్ప నాయకులు గాంధీ కుటుంబంలో ఉన్నారని ఆయన తెలిపారు.అలాగే రాజీవ్ గాంధీ ప్రాయంలోనే దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే!కానీ ఆయన జీవితం ప్రజలకు అంకితం చేసిన సంఘసంస్కర్త రాజీవ్.1991 సార్వత్రిక ఎన్నికల్లో పాల్గొనేందుకు వెళ్తున్న సమయంలో 1991 మే 21 రాత్రి 10:10 నిమిషాలకు పెరంబదూరంలో బాంబు పేలుళ్లలో మరణించిన భారత మాజీ ప్రధాని,భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ ముప్పై ఏళ్ల క్రితమే అభివృద్ధికి బాటలు వేసి,సాంకేతిక పరిజ్ఞానంతో దేశం దినదినాభివృద్ధి చెందాలనుకున్న వ్యక్తి రాజీవ్ గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో పాలక సభ్యులు అస్లాం, సంతుజూలియస్, కృష్ణ రెడ్డి, పాషా, రాము, అంజి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను

# ఆశీర్వదించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



మైలవరం (ప్రశ్న న్యూస్ కంపా వారి పెళ్లిసందడిలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు.కొండపల్లి మున్సిపాలిటీకి చెందిన తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ నాయకులు కంపా కోటేశ్వరరావు కుమార్తె వాసవి వివాహం అజిత్ తో కొండపల్లిలోని బి కాలనీ ఆడిటోరియంలో బుధవారం జరిగింది. ఈ వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణప్రసాదు నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్డీఏ కూటమి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# టీమ్స్ ఆస్పత్రి నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేయండి: కార్యదర్శి క్రిస్టీనా చొంగ్తు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) సనత్‌నగర్‌లో నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి నిర్మాణం పనులను వేగవంతం చేసేందుకు ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను త్వరితగతిన అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి డా. క్రిస్టీనా చొంగ్తుఅన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సీనియర్ అధికారులు టిమ్స్ నిర్మాణ స్థలాన్ని సందర్శించి, పురోగతిని సమీక్షించారు.ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి డా. క్రిస్టీనా చొంగ్తు, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ శాఖ కార్యదర్శి హరిచందన దాసరి నేతృత్వంలో ఈ సందర్శన జరిగింది. నిమ్స్, కిమ్స్, యశోద, ఏఐజీ హాస్పిటల్స్ నుండి సీనియర్ వైద్య నిపుణులు, నిర్వాహకులు క్లినికల్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్లానింగ్‌కు సంబంధించి కీలక సూచనలు అందించారు. నిర్మాణ స్థలంలో సమగ్ర పరిశీలన అనంతరం, మిగిలిన పనులను వేగవంతం చేయడానికి, శాఖల మధ్య సమన్వయం పెంపొందించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు అధికారులు తెలిపారు.కార్డియాక్, కార్డియోథొరాసిక్ సర్జరీ, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సైన్సెస్‌లో టిమ్స్ సనత్‌నగర్‌ను అత్యాధునిక టెర్షియరీ కేర్ సంస్థగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు ఉన్నత వైద్య సేవలు అందించేందుకు నిరంతరం పర్యవేక్షణ జరుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ సమీక్షా లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ కలెక్టర్ ముకుంద రెడ్డి, వైద్య విద్య శాఖ డైరెక్టర్ (డీఎంఈ), టిమ్స్ నోడల్ అధికారితో పాటు రోడ్స్ అండ్ బిల్డింగ్స్ శాఖ, మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్, సాంకేతిక బృందాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘర్షణ కేసులో ఏడు మందికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష రెండు వేల రూపాయలు జరిమానా



**కర్నూలు (ప్రశ్న న్యూస్)** 2021 సంవత్సరంలో కర్నూలు, బంగారు పేట లో రోడ్డు వేసే సమయంలో జరిగిన ఘర్షణ కేసులో అప్పటి కర్నూలు టు టౌన్ సిఐ కి, సిబ్బందికి గాయాలు కావడానికి కారణం అయిన విషయంలో 7 మంది నిందితులకు 5 మంది మహిళలు, ఇద్దరు పురుషలు 5 సంవత్సరాల జైలు శిక్ష , ఒక్కొక్కరికి రూ. 2 వేల జరిమానా విధిస్తూ కర్నూలు అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి దివాకర్ బుధవారం తీర్పు వెలువరించినట్లు కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు తెలిపారు. బంగారు పేట,అప్పటి సిఐ పార్థసారథి రెడ్డి పిర్యాదు మేరకు కర్నూలు టు టౌన్ పియస్ క్రైమ్ నెంబర్ 461/ 2021 U/s 147,148, 307, 332, 324 R/W 149 IPC క్రింద కర్నూలు టు టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. అప్పటి టూ టౌన్ సిఐ పార్థసారథిరెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టి, కేసుకు సంబందించిన అన్ని ఆధారాలను, సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. అన్ని కోణాల్లో విచారించిన కర్నూలు అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి దివాకర్ 7 మంది నిందితులకు 5 సంవత్సరాల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ. 2 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. స్పెషల్ పిపిలు, దర్యాప్తు అధికారులు, కేసులో కీలక తీర్పు వచ్చేలా పని చేసిన ప్రస్తుత కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజా రావు , కోర్టు హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్, కానిస్టేబుల్ రామకృష్ణను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు.

# జంఝావతి సాధన సమితి ఏర్పాటు



**పార్వతీపురం(ప్రశ్న న్యూస్)** దశాబ్దాలుగా రైతులను ఊరిస్తున్న జంఝావతి పూర్తిస్థాయి ప్రాజెక్టు సాధన కోసం జంఝావతి సాధన సమితి ఏర్పాటు జరిగింది. పార్వతీపురం పట్టణంలోని ఏపీ ఎన్జీవో హొం లో ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతీ కృష్ణమూర్తి నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జంఝావతి సాధన సమితి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డాక్టర్ డి.పారి నాయుడు, అధ్యక్షులుగా చుక్క భాస్కరరావు, ప్రధాన కార్యదర్శిగా పల్లి రాజగోపాల్ నాయుడు, ఉపాధ్యక్షులుగా ఈర్ల సంజీవ నాయుడు, చుక్క చంద్రరావు, కొల్లి సింహాచలం, మాన్యం రామకృష్ణ, మంత్రపూడి వెంకటరమణలు, వర్కింగ్ ప్రెసిడెంట్ లు గా డాక్టర్ మంచి పల్లి శ్రీరాములు, సవరపు రామారావు, పాలక రంజిత్ కుమార్, ఇవి నాయుడు, కార్యదర్శులుగా సిగడం భాస్కరరావు, తీళ్ళ గౌరీ శంకరరావు, నెల్లి లక్ష్మనాయుడు, అట్టాడ రవికుమార్ లు, ప్రచార కమిటీ కన్వీనర్లుగా వి.శ్రీహరి, మేడిశెట్టి రామచంద్రారావు, వలిరెడ్డి కృష్ణ, రాజాన చిన్నం నాయుడు, బలగ శంకరరావు, వావిలపల్లి విశ్వనాథం లు, కార్యాచరణ కన్వీనర్ గా మరిశర్ల మాలతీ కృష్ణమూర్తి నాయుడు, కో కన్వీనర్ గా జాగారపు ఈశ్వర ప్రసాద్, గవిరెడ్డి రఘు సత్య సింహ చక్రవర్తి, వంగల దాలినాయుడు లు, చీఫ్ అడ్వైజర్లుగా పి వి కే మణికుమార్, జగన్నాథ ప్రసాద్ రాయగురు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన జంఝావతి సాధన సమితి ప్రతినిధులు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర వెనుకబాటుతనానికి, వలసలు పెరగడానికి జంఝావతి ప్రాజెక్టు పూర్తి కాకపోవడమే అన్నారు.

# ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలల బలోపేతానికి ప్రజా ప్రభుత్వం కృషి

- వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్
- మేడిపల్లి మండల కేంద్రంలో జూనియర్ కళాశాల మంజూరు
- కళాశాల ప్రారంభ సమావేశం



**వేములవాడ,(ప్రశ్న న్యూస్** వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లి మండల ప్రజలు గత కొన్నేళ్లుగా ఎదిరి చూస్తున్న చిరకాల కోరిక మేరకు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు అయిన నేపథ్య%శీ%లో బుధవారం మేడిపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా విప్ ఆది మాట్లాడుతూ ప్రైవేట్ కళాశాలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.కాగా తమ చిరకాల వాంఛ నెరవేరనున్న నేపథ్యంలో విద్యార్థులు,ప్రజలు హర్షం వ్యక్తం చేసి,ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల్ని 100 శాతం ఎస్సిలకే వినియోగించాలి

- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలోని ప్రతి ఎస్సీ కుటుంబానికి ప్రభుత్వం నుంచి లబ్ది చేకూరాలని, ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల్ని 100 శాతం ఎస్సిలకే వినియోగించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు. అమరావతి వెలగపూడి సచివాలయంలోని 5 వ బ్లాక్ సమావేశ మందిరంలో ఎస్సి సబ్ ప్లాన్ 2025 - 2026 యాక్షన్ ప్లాన్ పై సంబంధిత అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ఎస్సీల విద్య, వైద్యం, ఆరోగ్యం, ఉపాధి తదితర అంశాలపై సమీక్షించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, ఎన్టీఆర్ విద్యోన్నతి, ఎస్సి యువతకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ, స్వయం ఉపాధి, ఎస్సి కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలు పీఎం. ఏ.వై ఆవాస్ యోజన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి మాట్లాడుతూ నోడల్ ఏజెన్సీ అనుమతి లేకుండా ఎలాంటి పనులు చేపట్టొద్దని అధికారులను మంత్రి ఆదేశించారు.

## ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల

# ఏర్పాట్లు పూర్తి: కన్వీనర్ దాసరి ఒడ్డెన్న



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) జిల్లాలో ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని జిల్లా ఇంటర్ అధికారి పరీక్షల కన్వీనర్ దాసరి ఒడ్డెన్న తెలిపారు. పరీక్షల నిర్వహణలో పాల్గొనే సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బందితో జిల్లా ఇంటర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 119 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 43061, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 31996, మొత్తం 75,057 విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ప్రశ్నా పత్రాలను 29 పోలీస్ స్టేషన్లో భద్రపరిచామని, వాటిని 33 కస్టోడియన్లు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో జవాబు పత్రాలను పంపించే సమయంలో పాలిథిన్ కవర్లలో ఉంచి వాటిని సంబంధిత డిఆర్డిసి కేంద్రాలకు పంపించాలని సూచించారు. పరీక్షల్లో ఇంటర్ బోర్డ్ నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించేలా పర్యవేక్షణ చేయాలని పలు సూచనలు చేశారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఆన్లైన్లో హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలని, సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి సాంకేతికతను తీసుకొచ్చిన

# రాజీవ్ గాంధీ:మల్లు నందిని విక్రమార్క



మధిర(ప్రశ్న న్యూస్) పట్టణలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నవ భారత నిర్మాత, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది స్వర్గీయ రాజీవ్ గాంధీ మాత్రమేనని అంతే కాకుండా అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలిపిన ఘనత కూడా రాజీవ్ గాంధీదే నని గుర్తు చేసారు. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. దేశ యువతను సాంకేతిక రంగం వైపు మళ్ళించమే కాకుండా ప్రపంచ దేశాల ప్రముఖ కంపెనీలకు భారతీయులనే సీఈవోలుగా ప్రాతినిధ్యం వహించే స్తాయికి భారతదేశాన్ని ముందకు నడిపించారని అన్నారు. నేటి యువత రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేజెండ్ల సాయికుమార్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, పారుపల్లి విజయ్ కుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణ నాయక్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దార బాలరాజు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మరియు వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనకాపల్లి పట్టణంలో

# తిరంగా ర్యాలీ ఎంపీ సీఎం రమేష్



అనకాపల్లి (ప్రశ్న న్యూస్) భారత జవాన్లకు మద్దతుగా అనకాపల్లి పట్టణంలో రాజకీయాలకు అతీతంగా జరుగు భారీ తిరంగ ర్యాలీను విజయవంతం చేయాలి అని తెలిపిన అనకాపల్లి ఎం.పీ డాక్టర్ సి.ఎం రమేష్ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంతో దేశవ్యాప్తంగా తిరంగా యాత్ర నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా నిర్వహించడానికి ముఖ్య కారణమైన భారత సైన్యం, నావికాదళం, వైమానిక దళం, ఇతర సాయుధ దళ విభాగాల ధైర్య సాహసాలను అభినందిస్తూ, ప్రాణత్యాగం చేసి అమరులైన సైనికుల గౌరవార్థం రాజకీయాలకు అతీతంగా భారత జవాన్లకు మద్దతుగా అనకాపల్లి పట్టణంలో నిర్వహిస్తున్న తిరంగా ర్యాలీకి అనకాపల్లి జిల్లా స్థానిక ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు యువజన సంఘాలు మహిళా సంఘాలు జిల్లా వ్యాప్తంగా ప్రజలు విద్యార్థులు భారీ ఎత్తున కార్యక్రమంలో పాల్గొంటున్నారు అని తెలియజేశారు.గురువారం సాయంత్రం ఐదు గంటలకు పట్టణంలో సన్ క్యాస్టల్ హొటల్ జంక్షన్ నుండి ప్రారంభమయ్యి నాలుగు రోడ్ల కూడలి వద్ద ముగుస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా యువత పెద్ద ఎత్తున పాల్గొని తిరంగా ర్యాలీ ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## చందుర్తి పోలీస్ ఠాణాకు

# రాష్ట్ర స్థాయి గుర్తింపు..!

- కేసుల దర్యాప్తులో ఉత్తమ ప్రతిభ...!!
- పెండింగ్ కేసుల పరిష్కారంలో చందుర్తి ఎస్సై అంజయ్య కు డీజీపీ నుండి ప్రశంస
- రాష్ట్ర స్థాయిలో రెండో స్థానం సాధించడం గర్వకారణం
- జిల్లా ఎస్పీ : మహేష్ బీ.గితే



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,చందుర్తి పోలీస్ స్టేషన్ కేసుల దర్యాప్తులో కనబరిచిన ఉత్తమ ప్రతిభ,పెండింగ్ కేసుల సంఖ్యను గణనీయంగా తగ్గించి రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలిచింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను చందుర్తి సబ్ ఇన్స్పెక్టర్ అంజయ్య అందుకున్నారు. రాష్ట్ర స్థాయిలో టాప్ 10 పోలీస్ స్టేషన్లలో రెండవ స్థానాన్ని సాధించడం గర్వకారణమని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఈ ఘనత చందుర్తి పోలీస్ స్టేషన్‌ను వరించిందని ఎస్పీ పేర్కొన్నారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడంలో చందుర్తి పోలీస్ స్టేషన్ కీలకంగా వ్యవహరించిందని ప్రశంసించారు.ఈ విజయానికి తోడ్పడిన వేములవాడ సబ్ డివిజన్ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు,సబ్ ఇన్స్పెక్టర్ అంజయ్య,పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. రాష్ట్ర స్థాయిలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు గౌరవం తీసుకురావడంలో వీరి పాత్ర ప్రశంసనీయం అని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ముక్కంటి సేవలో రష్మీ ఠాగూర్.



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్) జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని బుధవారం మిస్ ఏసియా, జాతీయ చేనేత అంబాసిడర్ రష్మీ ఠాగూర్ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేశారు దర్శనానంతరం మృత్యుంజయ సన్నిధిలో వేద పండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక తీర్థ ప్రసాదాలు అందజేశారు. రష్మీ ఠాగూర్ మాట్లాడుతూ చాలామంది భక్తులు తిరుమల దర్శనం అయిన తరువాత తప్పకుండా శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరిగే రాహు కేతు పూజలకు మొగ్గు చూపుతున్నారని అనంతరం స్వామిని దర్శించుకోవడం వల్ల మంచి ఫలితాలు లభిస్తున్నాయని, రానున్న రోజుల్లో శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం చాలా అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. అదేవిధంగా సౌత్ ఇండియాలో మిస్ వరల్డ్ పోటీలు చాలా సంతోషమని, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ కూడా మిస్ ఏసీయా లాంటి పోటీలను ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ నిర్వహిస్తే చాలా బాగుంటుందని దాంతోపాటు ఏపీలో ఉండే అమ్మాయిలు కూడా మంచి అవకాశాలు లభిస్తాయని తెలియజేశారు. ప్రభుత్వానికి కూడా తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలియజేశారు.

# ఘనంగా విమలదేవి జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) హైదర్ నగర్ కాంగ్రేస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు విమల దేవి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం ఆమె పుట్టినరోజు సందర్భంగా శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ, స్థానిక డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ లు తమ కార్యాలయాలలో శాలువా కప్పి సన్మానించి మాట్లాడుతూ కష్టపడి పని చేసే స్వభావం గల నాయకురాలు విమల అని,ప్రజా సేవకురాలు అని కొనియాడి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళా నాయకులు, సన్నిహితులు,బంధువులు కేక్ కట్ చేపించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వెలగాలని ఆశీర్వదించారు. కార్యక్రమం లో కార్యకర్తలు మహిళలు స్థానికులు పాల్గొన్నారు

# వివాహ వేడుకలకు చల్మెడ హాజరు..!
# నవ దంపతులకు ఆశీర్వాదాలు...!!



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామానికి చెందిన గుండెల్లి నరేష్ వివాహం వేములవాడ పట్టణంలోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో బుధవారం



జరగగా,చందుర్తి మండలం, రామన్నపేట గ్రామంలో జరిగిన తిప్పని రాములు–లింగవ్వ కూతురు వివాహానికి బుధవారం బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నవ దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జడ్జి శ్రీదేవి




కాప్రా (ప్రశ్నన్యూస్ ) బుధవారం రోజు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, మేడ్చల్ మల్కాజ్గిరి ప్రధాన న్యాయమూర్తి ఎన్. శ్రీదేవి,సీనియర్ సివిల్ జడ్జ్ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ వాల్ పోస్టర్ ను విడుదల చేసారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ ఏళ్ల తరబడి వివాదంలో ఉన్న రెవెన్యూ మరియు కుటుంబ సమస్యలను లోక్ అదాలత్ ద్వారా ప్రజలు పరిష్కరించుకోవలసిందిగా ఆమె సూచించారు. ఈ లోక్ అదాలత్ ద్వారా ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈవాల పోస్టర్ని అన్ని పోలీస్ స్టేషన్లో పెట్టాల్సిందిగా పోలీస్ డిపార్ట్మెంట్ ను కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కుషాయిగూడ, ఘట్కేసర్, కీసర, నేరేడ్మేట్, చెర్లపల్లి, మల్కాజ్గిరి పోలీస్ సిబ్బంది, లైసన్ ఆఫీసర్ పి. నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గెరిల్లా వ్యూహాలతో దాడులకు
# సూత్రధారి సంబాల కేశవరావు

## - ఛత్తీస్‌గఢ్ కాల్పుల్లో మృతి





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మావోయిస్టు పార్టీకి నాయకత్వం వహిస్తోన్న కీలక నేతలు, చురుగ్గా పని చేసే అగ్ర నేతలు ఉన్నారన్న సమచారంతోనే కర్రె గుట్టలను పోలీసు బలగాలు అష్ట దిగ్భంధం చేశాయి. ఈ నాయకులను మట్టుబెడితే ఇక మావోయిస్టు పార్టీ దిక్కుతోచనిస్థితిలో పడిపోతుందన్నది పోలీసుల వ్యూహం. నయానో, భయానో ఇప్పటి వరకు కింది స్థాయి క్యాడర్‌ను కంట్రోల్ చేశారు పోలీసులు. అప్పడప్పుడు కీలక నేతలను పట్టుకుని కాల్చి చంపిన ఘటనలు ఉన్నాయి. ఇలా క్యాడర్‌ను, లీడర్లను టార్గెట్ చేస్తూ మావోయిస్టు పార్టీని బలహీనపర్చారు. అయితే మావోయిస్టు అగ్రనేతల కనుసన్నల్లో అప్పడప్పుడు ఆ పార్టీ పోలీసులపై గెరిల్లా దాడులు చేస్తూ ఉనికి చాటుకుంటునే ఉంది. ఆపరేషన్ గ్రీన్ హంట్, ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టు పార్టీ మొత్తాన్ని తుడిచిపెడతామని ఎన్డీఏ సర్కార్ ప్రకటించి ఆ దిశగా ముందుకు సాగుతూ వచ్చింది. ఇక ఇదే చివరి అంకం అంటూ కర్రె గుట్టలపై అగ్రనేతలంతా ఉన్నారని వారిని పట్టుకుంటే మావోయిస్టు పార్టీ అంతరించినట్లేనని లెక్కలు వేస్తోంది. దీనికి ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ పేరుతో చర్యలు తీసుకుంది. కర్రెగుట్టలతోపాటు దేశ వ్యాప్తంగా మావోయిస్టు ఉనికి ఉన్న ప్రాంతాలను భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. ఈ ఆపరేషన్‌లో కీలక నేత అయిన సంబాల కేశవరావు ఛత్తీస్‌గఢ్ అడవుల్లో పోలీసులు కాల్పుల్లో మరణించినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్‌షానే ట్వీట్ చేసి చెప్పారు. కేంద్ర హోంమంత్రి స్థాయి వ్యక్తి ఈ విషయాన్ని ప్రకటించారంటే నిజంగా సంచలనమే. ఇంతకీ ఎవరీ సంబాల కేశవరావు? ఆయన హిస్టరీ ఏంటీ, మావోయిస్టు పార్టీ కీలక ఘటనల్లో ఆయన పాత్ర ఏంటో చూద్దాం.

### - ఛత్తీస్‌గఢ్ అడవుల్లో సంబాల కేశవరావు మృతి

ఛత్తీస్‌గఢ్ అడవుల్లో పోలీలులకు, మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. మరికొందరు గాయాలపాలయ్యారు. మృతి చెందిన వారిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి సంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈయన్నే గగన్న అని కూడా పిలుస్తారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత. 2018లో నాటి మావోయిస్టు ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ల గణపతి అనారోగ్య కారణాల వల్ల నాయకత్వ బాధ్యతల నుంచి తప్పుకోగా, పార్టీలో సీనియర్ అయిన సంబాల కేశవరావు ఆ బాధ్యతలు స్వీకరించారు. సెంట్రల్ మిలిటరీ కమిషన్ బాధ్యతలు నిర్వరిస్తున్నారు.

### - వరంగల్‌లో ఇంజనీరింగ్ చేసిన కేశవరావు

బసవరాజు 24 సంవత్సరాలు పొలిట్‌బ్యూరో సభ్యుడిగా పని చేశాడు. పార్టీ సెంట్రల్ మిలిటరీ కమిషన్ ఇన్‌చార్జ్‌గా కూడా పని చేశాడు. బసవరాజు వరంగల్‌లోని రీజినల్ ఇంజనీరింగ్ కాలేజీ నుంచి బి.టెక్ పూర్తి చేశాడు. 1970లో అడవిబాటపట్టాడు.

### - మెరుపు దాడులకు మారు పేరు సంబాల

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాల్లోనీ జీయన్నపేట గ్రామానికి చెందిన వ్యక్తి కేశవరావు. 1955లో ఆయన జన్మించారు. మావోయిస్టు పార్టీ అంతటిని నడుపుతున్న కీలక నేతగా సంబాల కేశవరావు ఉన్నారు. పోలీస్ మోస్ట్ వాంటెడ్ లిస్ట్‌లో ఉన్న అగ్రనేత సంబాల కేశవరావు. ఇతను సైనిక వ్యూహకర్తగా పార్టీలో పేరు ఉంది. పీఎల్‌జీఏ అంటే పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ మిలటరీ విభాగానికి నాయకత్వం వహించి భద్రతా బలగాలపై ఎన్నో దాడులకు పాల్పడ్డారు. గెరిల్లా వ్యూహాలను అమలు చేయడంలో అత్యంత నైపుణ్యం ఉన్న నాయకుడిగా పేరు. పేలుడు పదార్థాల నిపుణిడిగా పార్టీ ఆయన్ను గుర్తించింది. సంబాల కేశవరావు సెంట్రల్ మిలిటరీ కమిషన్‌కు నాయకత్వం వహిస్తున్నారు. ఆయుధ వ్యాపారులతో మంచి సంబంధాలు కలిగిన కీలక నేత. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా వంటి రాష్ట్రాల్లో జరిగిన అనేక గెరిల్లా దాడుల్లో సంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు చెబుతారు. ఆపరేషన్ కగార్ టార్గెట్‌లో ఉన్న అగ్రనేత.

### - సంబాల కేశవరావు నాయకత్వంలో జరిగిన మిలటరీ ఆపరేషన్లు

### - 2003 లో చంద్రబాబుపై దాడి

తిరుపతి సమీపంలోని అలిపిరి ఘాట్ రోడ్డు, వెంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్ళే మార్గంలో 2003 అక్టోబర్ 1వ తేదీన నాటి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు కాన్వాయ్‌పై మావోయిస్టులు అత్యంత శక్తివంతమైన క్లెమోర్ మైన్‌లు రిమోట్ ద్వారా పేల్చి దాడికి పాల్పడ్డారు. బుల్లెట్ ప్రూఫ్ కారులో ప్రయాణిస్తున్న చంద్రబాబు భుజం, కాలుకు గాయాలయ్యాయి. కాన్వాయ్‌లోని పోలీసులు, దగ్గర్లో ఉన్న ప్రజలు గాయపడ్డారు. ఈ దాడికి ప్రధాన సూత్రధారి సంబాల కేశవరావని పోలీసులు నిర్ధారించారు. ఏకంగా సీఎంపైనే ఈ దాడికి పాల్పడటం దేశవ్యాప్తంగా చర్చాంశనీయంగా మారింది. ఎంతో భద్రత ఉండే వీఐపీ వాహణ శ్రేణిపై జరిపిన ఈ దాడితో భద్రతా లోపాలు బయటపడ్డాయి. ఈ దాడి తర్వాత దేశంలో వీఐపీ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. చంద్రబాబుకు జెడ్ ప్లక్ క్యాటగిరీ భద్రత ఏర్పాటు చేశఆరు.

### - దంతేవాడ దాడి ప్రధాన సూత్రధారి సంబాల కేశవరావు

ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో మావోయిస్టులు చేసిన దాడి దేశ చరిత్రలోనే ఘోరమైన దాడిగా పోలీసులు అభివర్ణిస్తారు. 2010 ఏప్రిల్ 6వ తేదీన సీఆర్పీఎఫ్‌కు చెందిన 75 మంది పోలీసులు, ఒక స్థానిక పోలీసుతో కలిసి కూంబింగ్ చేస్తుండగా మావోయిస్టులు అంబుష్ వేసి దాడి చేశారు. తుపాకులతో కాల్పులు, గ్రెనెడ్లు, ఐఈడీలను పేల్చి సీఆర్పీఎఫ్ దళాలపై మావోలు విరుచుకుపడ్డారు. దీంతో 76 మంది మృత్యువాత పడ్డారు. ఈ దాడిలో 300 మందికిపైగా మావోయిస్టులు పాల్గొన్నట్లు పోలీసులు అంచనా వేశారు. ఈ దాడుల సూత్రధారి సంబాల కేశవరావేనని పోలీసులు తెల్చిచెప్పారు.

### - రాజకీయ నాయుకులే లక్ష్యంగా జరిగిన అతి పెద్ద దాడి జీరంఘాట్ దాడి

జీరం ఘాట్ దాడి మే 25, 2013న జరిగింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని జీరం ఘాట్‌లో మావోయిస్టులు జరిపిన దాడుల్లో 27 మంది మరణించారు. ఇది చాలా కీలకమైన దాడిగా చెబుతారు. రాజకీయ నాయకులు టార్గెట్‌గా జరిపిన దాడుల్లో ఇదే అతి పెద్ద దాడిగా పోలీసులు అభివర్ణిస్తారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా, దర్బలోయలో జీరం ఘాట్ వద్ద జగదల్పూర్ – సుక్మా హైవేపై ఈ దాడి జరిగింది. 2013లో జరిగిన శాసన సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బస్తర్ ఏరియాలో పరివర్తన యాత్ర నిర్వహించింది. సుక్మా జిల్లా నక్సల్స్ అత్యంత ప్రభావితం చూపే ప్రాంతం. ఓ రకంగా చెప్పాలంటే మావోయిస్ట్ పార్టీ ప్రకటించిన రెడ్ కారిడార్ ప్రాంతంగా చెప్పవచ్చు. పరివర్తన యాత్రలో పాల్గొన్న చత్తీస్‌ఘడ్ కాంగ్రెస్ నాయకులే లక్ష్యంగా మావోయిస్టులు అంబుష్ వ్యూహాన్ని అమలు చేశారు. ఏకే 47, ఇన్సాస్ రైఫిల్స్, గ్రెనెడ్లు, ఐఈడీ, ఆటోమెటిక్ ఆయుధాలతో కాంగ్రెస్ నేతల వాహన శ్రేణిపై ఆకస్మిక దాడి జరిపారు. దాదాపు 200 మంది మావోయిస్టులు ఇందులో పాల్గొన్నారు. ఈ దాడిలో 27 మంది మరణించారు. ఛత్తీస్‌గఢ్ మాజీ మంత్రి సల్వాజుడుం సృష్టికర్త మహేంద్ర కర్మ ఈ దాడిలో మరణించారు. మావోలకు వ్యతిరేకంగా ప్రత్యేక దళం సల్వాజుడుంను రూపొందించి ఉద్యమం నడిపిన వ్యక్తి మహేంద్ర కర్మ. ఆయనతోపాటు ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ అధ్యక్షుడు నందకూమర్ పటేల్, ఆతని కుమారుడు దినేశ్ పటేల్, మాజీ కేంద్రమంత్రి విద్యాచరణ్ శుక్లా, మాజీ ఎమ్మెల్యే ఉదయ మద్లియార్, దాదాపు 10 మంది సెక్యూరిటీ సిబ్బంది, ఇతర కాంగ్రెస్ కార్యకర్తలు ఆ దాడిలో ప్రాణాలు కోల్పోయారు. దీనికి మాస్టర్ మైండ్ సంబాల కేశవరావేనని పోలీసులు చెబుతున్నారు.

### - 2019లో గడ్చిరోలి ప్రతీకార దాడికి సూత్రధారి

మహరాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో జరిగిన ఐఈడీ బాంబు దాడిలో 15 మంది సీ -60 కమాండోలు ప్రాణాలు కోల్పోయారు. వారితోపాటు ఒక సామాన్య పౌరుడు చనిపోయారు. ఈ దాడి 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో జరిగింది. ఎన్నికల వేళ మావోయిస్టులు తన ఉనికిని చాటుకోవడం కోసం చేసినట్లు పోలీసులు భావించారు. అంతేకాకుండా 2018లో గడ్చిరోలి లో జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 40 మంది మావోయిస్టులు చనిపోయారు. దీనికి ప్రతీకారంతో ఈ దాడి చేసినట్లు మావోయిస్టులు చెప్పారు. 2019 మే 1వ తేదీన రాత్రి దాదాపూర్ గ్రామంలో రహదారి నిర్మాణ పనులకు సంబంధించిన 30కుపైగా వాహనాలను తగులబెట్టారు. ఈ సమాచారంతో క్విక్ రెస్పాన్స్ టీమ్‌లోని 15 మంది సీ–60 కమాండోలు స్థానిక డ్రైవర్‌తో కలిసి పురాడా పోలీస్ స్టేషన్ నుంచి వాహనంలో వెళ్తుండగా లెందరీ నుల్లా అనే ప్రాంతం వద్ద ఉన్న కల్వర్ట్ కింద ఐఈడీలు పేల్చారు. దీంతో డ్రైవర్ సహా 16 మంది మరణించారు. 30–40 కిలోల ఆర్డీఎక్స్ వాడినట్లు తెలిసింది. ఈ దాడిలో టిప్పగడ్, దేప్రీ, పెర్మిలీ, అహేరీ, కేకడి, ఎటపల్లి దళాలు పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ దాడి వ్యూహకర్త సంబాల కేశవరావుగా పోలీసులు అనుమానిస్తున్నారు.

### - హిడ్మా ఉచ్చులోకి లాగి 2021లో బీజాపూర్ - సుక్మా దాడి

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా– బీజాపూర్ సరిహద్దు ప్రాంతం జోనాగుడ గ్రామ సమీపంలో ఏప్రిల్ 3, 2021లో మావోయిస్టులు భద్రతాబలగాలపై దాడి చేశారు. ఇందులో 22 మంది పోలీసులు మరణించగా 31 మంది గాయపడ్డారు. భద్రతా దళాల చరిత్రలో ఈ దాడి ఘోరమైన దాడిగా పోలీసులు అభివర్ణిస్తారు. ఛత్తీస్‌గఢ్ దక్షిణ బస్తర్ అడవుల్లో సుక్మా– బీజాపూర్ సరిహద్దు, జోనాగూడ గ్రామ సమీపంలోని జగర్ గుండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దాడి జరిగింది. 2021 ఏప్రిల్ 2వ తేదీ రాత్రి సీఆర్పీఎఫ్, కోబ్రా యూనిట్, డిస్ట్రిక్ రిజర్వ్ గార్డ్స్, 2000 మంది కూంబింగ్‌లో పాల్గొన్నారు. పోలీసుల మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు లీడర్ హిడ్మా సెర్చింగ్ ఆపరేషన్ ఇది. ఇంటలిజెన్స్ సమాచారంతో భద్రతా బలగాలు ఈ సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. అయితే భద్రతా బలగాల ఉనికిని ముందాగానే పసిగట్టిన మావోయిస్టులు హిడ్మా సమాచారాన్నే తమ దాడికి ఉపయోగించుకుని విరుచుకుపడ్డారు. దాదాపు 400మంది మావోయిస్టులు 3 వైపుల నుంచి ఈ పోలీసు బలాగలను చుట్టుముట్టాయి. ఎల్ఎంజీ, రాకెట్ లాంచర్లు, ఐఈడీలతో వారిపై ముప్పేట దాడికి దిగారు. నాలుగు గంటలపాటు భీకరంగా పరస్పర దాడులు జరిగాయి. మూడు వైపులా మావోయిస్టులు ఉండటంతో భద్రతా బలగాలు తప్పించుకునే మార్గం లేని పరిస్థితి. ఈ దాడిలో 22 మంది మరణించగా, 31 మందికి గాయాలయ్యాయి.

అయితే ఈ దాడి అంతా పక్కా ప్లాన్‌తో హిడ్మా ఇన్‌ఫర్మేషన్‌తో ప్రణాళికా బద్ధంగా పోలీసులను ఉచ్చులోకి లాగినట్లు నివేదికలు చెబుతున్నాయి. అయితే ఈ దాడిలో 20 మంది మావోయిస్టులు మరణించినట్లు పోలీసులుచెబుతున్నారు. మరణించినమావోలను, గాయపడిన వారిని నాలుగు ట్రాక్టర్లలో మావోయిస్టులు తీసుకెళ్లినట్లు పోలీసు నివేదికలు చెబుతున్నాయి. ఈ పథకం సూత్రధారి సంబాల కేశవరావేనని పోలీసులు చెబుతున్నారు.

# వ్యాస మహర్షి వారసులం, మా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ఎక్కడ

## - అఖిల భారత బెస్త మహాసభ
## - బెస్తలకు రాజకీయ పదవులు ఇవ్వరా : రాష్ట్ర కో
## - కన్వీనర్ టి. సాయి ప్రదీప్ త్వరలో సీఎం, డిప్యూటీ సీఎం, బీజేపీ అధ్యక్షురాలిని కలుస్తాం బెస్తల సమస్యలపై వినతిపత్రం అందజేస్తాము





కర్నూలు (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బెస్త కులస్థులకు రాజకీయ పదవులు ఇవ్వాలని అఖిల భారత బెస్త మహాసభ డిమాండ్ చేసింది. రాష్ట్రంలో సంప్రదాయ మత్స్యకారులుగా ఉన్న తమను కేవలం ఓటు బ్యాంక్ , జనాభా లెక్కల కోసమే వాడుకుంటున్నారు తప్ప ఎలాంటి సాధికారత కోసం ప్రభుత్వాలు , రాజకీయ పార్టీలు కృషి చేయడం లేదని కో కన్వీనర్ సాయి ప్రదీప్ ఆందోళన వ్యక్తం చేశారు.

**కూటమి ప్రభుత్వమా మాకు పదవులు ఏవి :** కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో బెస్తలకు రాజకీయ గుర్తింపునివ్వాలని, పార్టీ పదవుల్లో నామినేటెడ్ పదవుల్లో రాష్ట్రంలో బెస్తలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అఖిల భారత బెస్త మహాసభ రాష్ట్ర కో – కన్వీనర్ టి. సాయి ప్రదీప్ ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా కేంద్రంలోని బిర్లా కాంపౌండ్ సమీపాన ఉన్న బ్రహ్మారెడ్డి ప్రజా వైద్యశాల కాన్ఫరెన్స్ హాల్లో భగవాన్ శ్రీ వ్యాస మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి బెస్తల ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి ప్రదీప్ మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 75 సంవత్సరాలు దాటినా కూడా బెస్తలు కనీసం చిన్న చిన్న పదవుల్లో కూడా రాలేకపోతున్నారని, కనీసం వారికి జనాభా నిష్పత్తి ప్రకారం రావలసిన రాజ్యాంగపరమైన పదవులు ఎమ్మెల్యే, ఎంపీ,ఎమ్మెల్సీ లాంటి పదవులు కోల్పోయినప్పటికీ కనీసం రాష్ట్రస్థాయి చైర్మన్లు కానీ డైరెక్టర్లను కానీ నియమించపోవడం సరైందికాదని దుయ్యబట్టారు. త్వరలో ప్రకటించబోయే మార్కెట్ యార్డ్ చైర్మన్ లు, దేవస్థానం చైర్మన్లు, రాష్ట్ర స్థాయి చైర్మన్లతో పాటు పార్టీ పదవులలో బెస్తలను నియమించాల్సిన బాధ్యత రాష్ట్ర కూటమి ప్రభుత్వంతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో బెస్తలు గెలుపు ఓటములు శాసించే స్థాయిలో ఉన్నారని, వారికి తగిన గుర్తింపు ఇవ్వ లేనప్పుడు భవిష్యత్తులో స్థానిక ప్రజా ప్రతినిధులు సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

**చంద్రబాబు , పవన్ కళ్యాణ్ మాకు ఎందుకు సహకరించరు :** ఇప్పటికే స్థానికంగా బెస్తలకు గుర్తింపు లేకపోవడంతో వారు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, వారి ఆవేదన అర్థం చేసుకోవాల్సిన బాధ్యత కూడా కూటమి ప్రభుత్వంపై ఉందని అన్నారు. త్వరలో బెస్తల సమస్యలపై, బెస్తలకు రాజకీయంగా జరుగుతున్న అన్యాయాలపై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ల దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు.

**అన్ని స్థాయిల్లో బెస్త నాయకత్వం :**, త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి అఖిల భారత బెస్త మహాసభ కమిటీలు, గ్రామస్థాయిలో, మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో, కమిటీలు ఏర్పాటు చేయడమే కాకుండా వారికి అనుబంధం విభాగాలైన మహిళా, యువజన, విద్యార్థి, ఐటీ విభాగాలను ఏర్పాటు చేసి బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం రాయలసీమ ఇన్చార్జి మిడుతూరు శ్రీనివాసులు మాట్లాడుతూ.. బెస్తలు రాజకీయ చైతన్యం కాలేనంత కాలం వ్యక్తులకు రాజకీయ భవిష్యత్తు కాదని వాళ్లకు రావాల్సిన విద్య, ఉద్యోగ, ఉపాధి రాజకీయ రంగాల వాటా కోసం ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మత్స్యకార విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కరరావు, రాయలసీమ విద్యార్థి యువజన పోరాట నాయకుడు బెస్త ఉదయ్, తెలుగుదేశం పార్టీ బెస్త సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు పీజీ వెంకటేష్, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు ఆనంద్ రాజ్, రాష్ట్ర నాయకులు దేవలాపురం జయన్న, జిల్లా నాయకులు ఎద్దుల వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ కర్నూలు నగర బీసీ సెల్ కార్యదర్శి కొత్తిమీర వెంకటేశ్వర్లు, జాతీయ మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గ్యాస్ శ్రీనివాసులు, గంగపుత్ర ఉచిత వివాహ పరిచయ వేదిక అధ్యక్షులు బత్తిని రాధాకృష్ణ, రాఘవేంద్ర, నారాయణ, సుబ్రహ్మణ్యం, పరమేష్, మల్లికార్జున, బెస్త సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మీ అక్రమాలకు సిబ్బంది గులాం..

# మీ అవినీతికి సలామ్

- మల్కాజిగిరిలో డిసి రాజు సహకారంతో అక్రమ నిర్మాణాల జోరు
- ప్రజాప్రతినిధుల అండ..దళారుల బ్రోకరిజం
- ఎటు చూసినా నిబంధనలకు పాతర, అక్రమ నిర్మాణాల జాతర
- కళ్లు మూసుకున్న జోనల్ కమిషనర్ రవి కిరణ్, జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్







**మల్కాజిగిరి( ప్రశ్న న్యూస్)** జిహెచ్ఎంసిలో అవినీతి అక్రమాలు చేయడంలో సిబ్బంది అధికారులు ఒకరిని మించి ఒకరు ముందువరుసలో వెళ్తున్నారు. ఒక్కొక్కరు రాజు వలె అక్రమాలకు తెగబడ్డారు వీళ్లకు డ్యూటీ కంటే నెలకు వచ్చే అక్రమ సంపాదననే 1000% అధికమంటే అతిశయోక్తి కాదేమో.? మల్కాజిగిరి సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఏసీపి పేరుతో డిసి.. డిసి పేరుతో ఏసిపి మరి ఎవరు అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారో వాళ్ల అవినీతి మనసికే తెలియాలి. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ అనుమతులు లేకుండానే అడ్డగోలుగా భవనాలు వెలుస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమ దందాలకు కొందరు ప్రజాప్రతినిధులే అండగా నిలుస్తున్నారనీ, వారి అండదండలతో దళారులు రెచ్చిపోతున్నారనీ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మల్కాజిగిరిలోని ప్రధాన రహదారుల పక్కన, ఇరుకు సందుల్లో నిబంధనలకు విరుద్ధంగా భవనాలను నిర్మిస్తున్నారు. సెట్‌బ్యాక్ నిబంధనలు, పార్కింగ్ స్థలాలు, నిర్మాణ ఎత్తు పరిమితులు వంటివి పట్టించుకోకుండా తమ ఇష్టానుసారం నిర్మాణాలు చేపడుతున్నారు. ఇక్కడి అక్రమ నిర్మాణాలకు కొందరు స్థానిక ప్రజాప్రతినిధులు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీరి అండదండలతో అక్రమ నిర్మాణాలకు సంబంధించిన పనులు మేము చూసుకుంటామని దళారులు రంగంలోకి దిగుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్మాణాలు ప్రారంభించినా అధికారుల తనిఖీలకు అట్టు పెట్టుకున్నా, ఈ దళారులే వ్యవహారం చక్కబెడుతున్నారని ప్రచారం జరుగుతోంది. పైగా అక్రమ నిర్మాణదారులకు దళారులు ఉచిత సలహాలిస్తూ, మున్సిపల్ నిబంధనలను ఎలా ఉల్లంఘించాలో మార్గనిర్దేశం చేస్తున్నారని తెలుస్తోంది.



నిబంధనలకు విరుద్ధంగా అంతస్తులు పెంచడం, సెట్‌బ్యాక్‌లను వదిలివేయకపోవడం వంటివి యథేచ్ఛగా సాగుతున్నాయి. ఈ అక్రమాలకు టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది సహకరిస్తున్నారని స్థానికుల విమర్శలు. లంచాలు తీసుకొని అధికారులు కళ్లు మూసుకుని ఉండటంతోనే, ఈ అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు. అక్రమ నిర్మాణాల వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇరుకు రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ స్థలాల కొరత, సరిపడా నీటి సరఫరా లేకపోవడం, మురుగునీటి పారుదల వ్యవస్థ అస్తవ్యస్తం కావడం వంటి సమస్యలు నిత్యకృత్యంగా మారాయి. అంతేకాకుండా, సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా నిర్మించే ఈ భవనాలు ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



### అధికారులు స్పందించేదెప్పుడు.?

మల్కాజిగిరిలో అక్రమ నిర్మాణాల అవినీతి దందా శరవేగంగా విస్తరిస్తున్నప్పటికీ, డిప్యూటీ కమిషనర్ రాజు, టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది, జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు గానీ దీనిపై ఎందుకు దృష్టి సారించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన ఉన్నత అధికారులు కళ్లు తెరిచి, ప్రజాప్రతినిధుల అండదండలు, దళారుల బ్రోకరిజంపై సమగ్ర విచారణ జరిపి, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## వేసవి సెలవుల్లో పదవ తరగతి విద్యార్థులకు

# క్లాసులు నడపవచ్చా..?

- డీఈవో, ఎంఈఓ లకు ఫోన్ చేసిన స్పందించరు ఎందుకు..?
- ప్రభుత్వం సెలవులు ప్రకటించిన ప్రైవేటు పాఠశాలలో యదేచ్ఛగా విద్యాబోధనలు
- డబ్బుల కోసం విద్యార్థులను జలగల్లా పీడుస్తున్న ఉపాధ్యాయులు






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ విద్యాశాఖ వేసవి సెలవులు ప్రకటించాక తరగతులు నిర్వహించవద్దని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన ఎక్కడ అమలు జరగడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ ఉత్తర్వులను ప్రక్కన పెట్టి పదవ తరగతి విద్యార్థుల కు వేసవి సెలవుల్లో కూడా యదేచ్ఛగా తరగతులు నిర్వహిస్తున్నారని అలాంటి పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా మౌనం వహించడం వెనక లంచాలే కారణమా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పి ఎన్ టి కాలనీ దిల్ సుఖ్ నగర్ శ్రీ సాయి గ్రామర్ హైస్కూల్లో వేసవి సెలవుల్లో పదవ తరగతి విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారని ఆర్టిఐ రక్షక్ హ్యూమన్ రైస్ సొసైటీ సభ్యులకు ఫిర్యాదు చేశారు. శ్రీ సాయి గ్రామర్ హై స్కూల్ లో పదవతరగతి విద్యార్థులకు పాఠాలు నిర్వహిస్తున్నారని సమాచారం అందడంతో పాఠశాలకు వెళ్లి చూడగా అక్కడ విద్యార్థులకు తరగతు నిర్వహిస్తున్నారు. వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహించవద్దని ప్రభుత్వం తెలిపిన ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్నారని విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తామని వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహించే పాఠశాలలను వెంటనే మూసివేయాలని ఆర్టిఐ రక్షక్ హ్యూమన్ రైట్స్ సొసైటీ కార్యనిర్వాహక సభ్యులు అనిల్ గోకికర్ డిమాండ్ చేశారు. అక్రమ సంపాదన కోసం విద్యార్థులను జలగల్లా పట్టిపీడించే ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నందాల అనిల్, మాధవ కృష్ణ, కళ్యాణ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అయితే విద్యాశాఖ అధికారులకు ఎంఈఓ కు ముందుగానే ప్రైవేటు పాఠశాలల యజమాన్యులు కలిసి అంతర్గత ఒప్పందం చేసుకొని ఫిర్యాదులు వస్తే మా స్కూలుకు రావద్దంటూ అధికారులకు లంచాలు ఎరచూపి యదేచ్ఛగా తరగతులు నిర్వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎంఈఓ డిఇఓ లంచాలకు ఆశపడి విద్యార్థులను శారీరక మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని సెలవుల్లో కూడా తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలపై ఫిర్యాదులు వచ్చిన ఎంఈఓ డిఈఓ లంచాలు తీసుకొని మౌనంగా ఉండడం వల్ల నగరంలో చాలావరకు స్కూళ్లలో ఇదే తంతు కొనసాగుతోంది. విద్యాశాఖ అధికారులకు ప్రభుత్వ నియమ నిబంధనల కంటే లంచాలే ముఖ్యం అన్నట్లుగా డ్యూటీ చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ కమిషనర్ స్పందించి నిబంధనలకు విరుద్ధంగా వేసవి సెలవులలో తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలను వెంటనే సీజ్ చేయాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరుపై సానుకూలంగా స్పందించిన మంత్రులు

- రాష్ట్ర రెవెన్యూ, ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రులకు టియుడబ్ల్యూజే(ఐజేయూ) ఆధ్వర్యంలో వినతి పత్రాలు



**పెద్దపల్లి ( ప్రశ్న న్యూస్)** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని వినతి పత్రాలు అందించగా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి నట్లు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్ తదితరులు తెలిపారు. జిల్లాలోని ఎలిగేడు మండలం ముప్పిరితోటలో జరిగిన రెవెన్యూ సదస్సుకు హాజరైన మంత్రులకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేశారు. జిల్లాలో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తున్న విధంగా 250 గజాల ప్రభుత్వ స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే జర్నలిస్టుల కోసం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ పథకానికి బదులు రూ.10 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించాలని, వివిధ కారణాల వల్ల మృతి చెందే జర్నలిస్టులకు రైతు బీమా వలే రూ.10 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పించాలనీ కోరారు. అక్రిడిటేషన్ కార్డు గల జర్నలిస్టులందరికి ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రయాణించేందుకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే విధంగా చొరవ చూపాలని, జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో 50 నుంచి 75% వరకు రాయితీ కల్పించాలని, జిల్లా కేంద్రంతో పాటు మంథని, సుల్తానాబాద్, ఆయా మండల కేంద్రాల్లో ప్రెస్ భవన్ ల కోసం ప్రభుత్వ స్థలాలు కేటాయించి భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారని తెలిపారు. ఇళ్ల స్థలాలపై కలెక్టర్ కు ఫోన్ చేసిన మంత్రి శ్రీధర్ బాబు జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు గాను తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు. జిల్లాలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు గాను ఎక్కడెక్కడ ప్రభుత్వ స్థలాలు ఉన్నాయో గుర్తించాలని శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు ఫోన్ చేసి ఆదేశించారు. స్థలాలు గుర్తించగానే అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి తీరుతామని, ఈ విషయమై పెద్దపల్లి, రామగుండం శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు, రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ కలిసి మాట్లాడుకుని తమ సమస్యను పరిష్కరిస్తామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుర్రసంపత్ కుమార్ గౌడ్, రాష్ట్ర మఫిషియల్ కమిటీ సభ్యులు సామల హరికృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమూర్తి యాదవ్, భూకల సారయ్య, సీనియర్ జర్నలిస్టులు గుడ్ల శ్రీనివాస్, కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, ముత్యాల క్రిష్ణ మూర్తి, మల్లేష్ యాదవ్, కల్వల శంకర్, తిరుపతి గౌడ్, లక్ష్మీపతి, అశోక్, సతీష్ రెడ్డి, రంజిత్, నాగపురి తిరుపతి, జె లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


## స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



**పెద్దపల్లి ( ప్రశ్న న్యూస్)** రామగిరి మండలం సెంటనరికాలనీ సింగరేణి విటిసిలో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంగళవారం ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ సింగరేణికి సహకరిద్దాం అభివృద్ధి బాటలో పయనించేలా కలిసి కృషి చేద్దాం. నిరుద్యోగ యువతీ యువకుల కోసం 38 కోర్సులను ప్రారంభిస్తున్నాం. అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం పాటు పడతా. రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సర్వేను జూన్ మొదటి వారంలో చేపట్టబోతున్నాం. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మంథని ని ఎంపిక చేశామని అన్నారు.

## బంగ్లాదేశ్‌లో ముదురుతున్న రాజకీయ సంక్షోభం

- యూనస్, ఆర్మీ చీఫ్ మధ్య తీవ్ర విభేదాలు



**బంగ్లాదేశ్ ( ప్రశ్న న్యూస్) :** పొరుగుదేశం బంగ్లాదేశ్‌లో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. తాత్కాలిక ప్రభుత్వ అధినేత ముహమ్మద్ యూనస్, ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్-ఉజ్-జమాన్ మధ్య విభేదాలు తారాస్థాయికి చేరడంతో దేశం మరో రాజకీయ సంక్షోభం దిశగా పయనిస్తోంది. షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంలో మొదట్లో మిత్రులుగా ఉన్న వీరిద్దరూ ఇప్పుడు ఎన్నికల నిర్వహణ, సైనిక జోక్యం, యూనస్ తీసుకుంటున్న వివాదాస్పద నిర్ణయాలపై భిన్న ధ్రువాలుగా మారిపోయారు. గతేడాది ఆగస్టులో భారీ విద్యార్థి నిరసనల నేపథ్యంలో షేక్ హసీనా పదవీచ్యుతురాలై దేశం విడిచి వెళ్లిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో సంస్కరణలు చేపట్టి, త్వరితగతిన ఎన్నికలు నిర్వహిస్తామన్న హామీతో యూనస్ తాత్కాలిక ప్రభుత్వానికి నేతృత్వం వహించారు. తొలినాళ్లలో ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్ ఈ మార్పును సమర్థించినప్పటికీ, ఎన్నికల నిర్వహణలో యూనస్ జాప్యం చేయడం, శిక్షపడిన ఇస్లామిస్ట్ నాయకులను, బంగ్లాదేశ్ రైఫిల్స్ (బీడీఆర్) తిరుగుబాటుదారులను విడుదల చేయడం వంటి చర్యలతో ఇరు వర్గాల మధ్య దూరం పెరిగింది. "ఈ ప్రభుత్వం స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన ఎన్నికలు నిర్వహించడానికి మాత్రమే ఉంది. గత తొమ్మిది నెలలుగా యూనస్ ఎన్నికల నిర్వహణకు తొందరపడటం లేదని జనరల్ వాకర్ గమనించారు" అని సీనియర్ జర్నలిస్ట్ సుబీర్ భౌమిక్ వ్యాఖ్యానించారు. 2009 నాటి బీడీఆర్ తిరుగుబాటులో 57 మంది ఆర్మీ అధికారుల హత్య కేసులో దోషులుగా తేలిన దాదాపు 300 మందిని ఈ ఏడాది విడుదల చేయడం సైన్యంలో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. మరో 400 మంది ఇస్లామిస్ట్ తీవ్రవాదులను విడుదల చేయడం కూడా దేశంలో ఉగ్ర కార్యకలాపాలు పెరగడానికి దోహదపడిందని సైనిక నాయకత్వం భావిస్తోంది. యూనస్‌కు సైనిక సలహాదారుగా నియమితులైన లెఫ్టినెంట్ జనరల్ కమ్రుల్ హసన్, అమెరికా రాయబారితో సమావేశమై తదుపరి ఆర్మీ చీఫ్ పదవికి మద్దతు కోరినట్లు ఆరోపణలు రావడంతో పరిస్థితి మరింత దిగజారింది. ఇది సైనిక నిబంధనల ఉల్లంఘనగా భావించిన జనరల్ వాకర్, హసన్‌ను తొలగించాలని మే 11న ప్రయత్నించగా, యూనస్ ఆ ఆదేశాలను అడ్డుకున్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసి, అధ్యక్షుడి అధికారాలను నిర్వీర్యం చేసేలా యూనస్ జూలైలో ఒక ప్రకటన చేయవచ్చని, తద్వారా జనరల్ వాకర్‌ను తొలగించి హసన్‌ను నియమించే అవకాశం ఉందని కథనాలు వెలువడుతున్నాయి. దీనికి ప్రతిగా జనరల్ వాకర్ నౌకాదళం, వైమానిక దళం, నిఘా వర్గాల మద్దతు కూడగడుతున్నట్లు సమాచారం. మరోవైపు, షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్‌ను రాబోయే ఎన్నికల్లో పోటీ చేయకుండా యూనస్ నిషేధించడం, సమగ్ర ఎన్నికల నిర్వహణ హామీపై నీలినీడలు కమ్ముకునేలా చేసింది. "ప్రధాన రాజకీయ పార్టీని పక్కనపెట్టి సమగ్ర ఎన్నికలు ఎలా నిర్వహిస్తారు?" అని భౌమిక్ ప్రశ్నించారు. ఈ పరిణామాలతో బంగ్లాదేశ్‌లో రాజకీయ అనిశ్చితి మరింత తీవ్రరూపం దాల్చుతోంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588